స్థాపితము 1925 రిజిస్టర్ నెం ఎ. 22

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

నంపుటి: 14 సంచిక: 156 :: హైద్రాబాద్, గురువారము 15 - 6 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

రాష్ట్ర పోలీసు సిబ్బందికి గృహవసతి

హైద్రాబాద్, జూన్ 14

ఆంధ్రప్రదేశ్ పోలీసు సిబ్బందికి, అధికారులకు, ఆశాఖకు చెందిన తదితరులకు గృహవసతి కలిగించు పథకానికి పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ పరిశీలించుచున్నారు.

పథకప్రకారం పోలీసువారి గృహనిర్మాణ సహకార సంఘాలు స్థాపింపబడి వాటి ద్వారా ప్రభుత్వం నుండి ఋణాలు సేకరించబడతాయి. అట్టి ఋణాలతో గృహాలు నిర్మించుకొనవచ్చు.

అ మ్మ కం

పాత పబ్లిక్ పేట (మార్కెట్ వద్ద) చుట్టూ ప్రహరీ గోడతోను, సమస్తమైన సౌకర్యములతోను, అను మానారు రూ. 4[illegible]/- అద్దెగల రెండంతస్తుల బంగళా [illegible] మునకు సిద్ధముగా నున్నది. ధర: రు. 18,000/-

వివరములకు:

ఆంధ్ర ప్రదేశ్ ఆక్షనర్స్,

(B. A. P.) ఇసామియాబజార్, హైద్రాబాద్.

పాకిస్తాన్‌కు సోవియట్ ఆర్థికసహాయం లభించబోదు

పాకిస్తాన్‌లోని సోవియటు రాయబారిస్పష్టీకరణ

సోవియట్ వ్యతిరేక ఒప్పందాల నుండి పాకిస్తాన్ తప్పుకోవాని సలహా

రావల్పిండి, జూన్ 14

పాకిస్తాన్ రెండవ పంచవర్ష ప్రణాళికకు సోవియట్ సహాయము లభించదని పాకిస్తాన్ సోవియట్ వ్యతిరేక కూటమినుండి వైదొలగిననే రష్యానుండి ఎట్టి సహాయాన్నైనా ఆశించవచ్చునని స్పష్టంచేయబడింది.

పాకిస్తాన్‌లోని సోవియట్ రాయబారి డాక్టర్ కపిట్సా వాషింగ్‌టన్‌నుండి తిరిగివచ్చిన పాకిస్తాన్‌కు సోవియట్ సహాయం లభించదని తేల్చిచెప్పుతూ తాటస్థ్యాన్ని వహించే దేశాలకు సోవియట్ సహాయం లభించగలదన్నారు.

శుక్రవారం పాకిస్తాన్ ప్రెసిడెంటు నిధికి సోవియట్ రాయబారి చేసిన ఇంటర్వ్యూలో పాకిస్తాన్ నవీన సంపదల మంత్రి ఎ. జడ్. భుట్టో మధ్య మాస్కోకు వెళ్లినప్పుడు ఆతడు సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌తో ఎట్టి పరిస్థితులలో పాకిస్తాన్ కమ్యూనిస్టుకు సహాయాన్ని ఇవ్వగలదో సంధించాడని తెలిపాడు.

పాకిస్తాన్ ఎట్టికూటమి చేరకుండా తటస్థ విధానాన్ని అంటించాలని కృశ్చేవ్ సూచించాడ సోవియట్ వ్యతిరేకకూటములు బ్రుందాలుండి పాకిస్తాన్ ఉపసంహరించుకున్న అన్ని రంగాలలో పాకిస్తాన్ సోవియట్ సాయం లభించగలదని డాక్టర్ కపిట్సా తెలిపాడు.

నేడే శ్రీశంకర్‌రావుదేవ్ రాక

హైద్రాబాద్, జూన్ 14

ఈ నెల 15, 16 తేదీలలో హైద్రాబాద్ మరియు నాగార్జున సాగర్ లందు శ్రీ శంకర్‌రావు దేవ్ పర్యటనా కార్యక్రమము ఈ విధంగా ఉన్నది:- 15 న తేది ఉదయం 5-35 జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో నికింద్రాబాద్‌కు రాక 10-30 సెక్రెటేరియట్ వద్ద అధికారులతో సమావేశం పగలు 3 గంటలు గాంధీభవన్‌లో ప్రెస్ కాన్ఫరెన్స్ తిలక్‌రోడ్డువద్ద ఖాదీ గ్రామ పరిశ్రమలబోర్డు సమావేశంలో పాల్గొనుట 6 గంటలకు హుస్మత్‌గంజ్‌లో బహిరంగసభ.

16వతేది ఉదయం 6గంటలకు నాగార్జునసాగర్‌కు కారులో వెళ్లుట. [illegible] 9-30నాగార్జునసాగర్ డామ్ మరియు కొండను చూచుట పగలు 3 గంటలకు హైద్రాబాద్‌కు తిరుగుప్రయాణం. 6గంటలకు హైద్రాబాద్‌కు రాక రాత్రి 7-30 గంటలకు కాకతీ జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం.

రైతులు అధునాతన పద్ధతులవలంబించాలి

తల్వాడి గ్రామంలో మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఉద్బోధ

హైద్రాబాదు, జూన్ 14

సిర్పూర్ తాలూకా తల్వాడి గ్రామంలో గత 9వ తేదీన వ్యవసాయ కార్మిక మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డికి ఘనమైన స్వాగమివ్వబడింది.

వ్యవసాయ దారుల బహిరంగ సమావేశంలో ఉపన్యసిస్తూ ఉత్పత్తిని పెంచుటకు రైతులు అధునాతన పద్ధతులను అనుసరించాలని మంత్రి కోరారు.

"ప్రజలు మేల్కొనకున్న బీదరికము, వెనకబడిన తనము నశించవు. తమ వెనకబడిన తనాన్ని తొలగించుకొనుటకు వారు సమాజాభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. చాలా కాలంనుండి రైతులను దోచుకతింటున్న మఖ్తాదార్లను, జాగీర్దార్లను తొలగించుటకు ప్రభుత్వంప్రయత్నించుచున్నది. సమాజాభివృద్ధి పథకం ప్రజలను స్వయం సామర్థ్యులుగా రూపొందించుట కారంభింప బడింది" అన్నారు శ్రీ రామచంద్రారెడ్డి.

సమితి సాధించిన పనులను సమితి అధ్యక్షులు శ్రీ ఆర్. బాబు వివరించారు. శ్రీ బాలకిషన్ దేశ్పాండే మాట్లాడుచూ యీ ప్రాంతం చాలా వెనకబడి యున్నదని, అభివృద్ధి పరచాల్సిన అవసరమెంతో యుందని చెప్పారు. తల్వాడి గ్రామ సర్పంచ్ శ్రీ రాజమల్లు మంత్రికి స్వాగతము చెప్పారు.

సిర్పూర్ పంచాయత్ కార్యాలయానికి మంత్రి శంకుస్థాపన జరిపారు. ఈ భవనము రు. 5 వేల ఖర్చుతో నిర్మింపబడుతుంది.

బిహార్ రాష్ట్రంలో అధిక వర్షాల వల్ల వరదలు

పాట్నా, జూన్ 14

గడచిన వారాంతం నుండి అధికవర్షాలు కురుస్తున్నందువల్ల ఫాల్గు తర్జనీ నదులు ఒడ్డులో రసి ప్రవహిస్తున్నాయని గయ జిల్లాలో వీని వరదనీరు వల్ల ఇరువది గ్రామాలు మునిగాయని వార్తలు చేరినవి.

ఫాల్గు నదిలో కలిసిన వరదలలో ఇద్దరు చాకలివాండ్లు కొట్టుకొని పోయారట. గయ నగరంలో నాగ్రా గండ్‌వద్ద ఈ నది నీటిలోకుళ్ళిపోయిన ఒక శిశువు శవం బయల్పడింది.

ఖిరు, కుసుండా, కాండి, జానక్‌పూర్‌లలో ఫాల్గునది నీరు మోకాలిలోతు ఉన్నదట. నది గట్టున ఉండే వారు వరదల భయంతో ఖాళీచేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లుతున్నారు. ధోబిగ్రామం వద్ద గ్రాండ్ ట్రంక్ రోడ్డుపై కుతుకవరకు నీరు ప్రవహిస్తున్నదట. గయ, రాంచి, హజారీబాగ్, ధన్‌బాద్, కలకత్తాల మధ్య బస్సు సర్వీసు ఆపివేయబడింది. తర్జని నది నీరు గూడా మూడు రోడ్ల ఎదురు రొమ్ములోతు నీళ్ళతో ముంచివేసిందట. ఈ మధ్య కురిసిన వర్షాల వల్ల గూడా గయపట్టణంలో పల్లపు ప్రాంతాలుజలమయమైనాయి. చాలా ఇండ్లు కూలిపోయినవి. ఇల్లు కూలడం వల్ల ముగురు గాయపడినారు.

ప్రభుత్వ బంధు భూములు

భూములులేనివ్యవసాయదార్లకు ఇవ్వాలని రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ

రాజమండ్రి, జూన్ 14

కృష్ణాజిల్లా రేపల్లె తదితర తాలూకాల్లో కింద గల ప్రభుత్వ బంజరు భూముల ప్రభుత్వం ఉద్దేశిస్తున్నట్లే వేలంవేసే బదులు భూములు లేని రైతులకు పట్టాగా ఇవ్వాలని రాష్ట్ర సమావేశమైన ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ కోరినది. ప్రభుత్వ ఈబంజరు భూముల వేలంవేసి ఆగా వచ్చే ఆదాయాన్ని హరిజనసమాజానికి వినియోగింప దలతింది.

రాష్ట్రాల పునర్నిర్మాణదృష్ట్యా ఏమైనా అవసరమైతే కొత్తపులు మినహా 1951లో జరిగిన దీజలాల ఒప్పందాన్ని మార్చరాదనీ దాదనను రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ తరచింది. నాగార్జున, శ్రీశైలం, పంపాడు ప్రాజెక్టులపై పని నిలిపరాదని కోరినది.

సోషలిస్టుపక్షి గడ్డురోజు

డా. లోహియా వ్యాఖ్య

హైద్రాబాదు, జూన్ 14

ఒరిస్సాలో జరిగిన మధ్యంతరపు ఎన్నికలలో సోషలిస్టు సాధించిన విజయాలను వ్యాఖ్యానిస్తూ డా॥ లోహియా ఇలా వర్ణిం.

సోషలిస్టులమయినందుకు బ్రుపసవు రోగిపడే బాధను పడుతున్నాము, వానిలాగానే చావుకలవొగ్గము. స్వస్థత చెందడానికి సతి ంచము ప్రస్తుతానికి యీతిలో మేము తలమునక లేస్తున్నాము ఇలాగే కొన్నాళ్ళు ఓపికపడితాము మంచి రోజులు రాకపోవనిదు ఉజ్జ్వల భవిష్యత్తుఉండగలదని నిస్తున్నాము

అంధ విద్యార్థి ప్రతిభ

బొంబాయి, జూన్ 14

ఈ మధ్య జరిగిన బొంబాయి విశ్వవిద్యాలయ ఎం. ఎ. పరీక్షలో 28 సంవత్సరాల వయస్సుగల రత్నాకర్ రాజె అను అంధ విద్యార్థి ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణుడయినాడు. ఈతను ఎల్. ఎల్. బి లో ప్రథమ సంవత్సరంగూడా పూర్తి చేశాడు.

అన్నినగరాలకన్నా కలకత్తాలో పురుషుల ఆధిక్యం

జెంషెడుపూర్, జూన్ 14

"భారతదేశమందలి నగరాలన్నిటికన్నా కలకత్తా నగరములో పురుషులు అధిక సంఖ్యలోనున్నారు. ప్రతి 1000 మంది స్త్రీలకు కలకత్తాలో 1,764గురు పురుషులున్నారు." అని సమాజాభివృద్ధి ప్రణాళికా సంఘ సలహాదారుడు డా. జె ఎఫ్. బుల్సారా నిన్న ఇచట జెంషెడుపూర్ రోటరీక్లబ్ సమావేశంలో మాట్లాడుచు వెల్లడించారు.

పురుషులు అధిక సంఖ్యలో నున్న రెండవ నగరం బొంబాయి. ఆచట ప్రతి 1000 మంది స్త్రీలకు 1,666 గురు పురుషులున్నారు. జెంషెడుపూర్‌లో ప్రతి 1000 మంది స్త్రీలకు 1,250 మంది పురుషులేయున్నందుకు డా. బుల్సారా సంతోషాన్ని వెల్లడించారు.

వచ్చే ఎన్నికల్లో రామరాజ్య పరిషత్తు అభ్యర్థులు

శాసన సభలకు 1200, పార్లమెంటుకు వంద మంది

వారణాశి, జూన్ 14

వచ్చే జనరల్ ఎన్నికల్లో రామరాజ్య పరిషత్తు తరఫున శాసన సభలకు 1200 మందిని పార్లమెంటుకు 100 మందిని అభ్యర్థులుగా నిలుపగలమని రామరాజ్య పరిషత్తు స్థాపకనాయకుడు స్వామీ కరపాత్రజీ మహారాజు నేడు ప్రకటించారు.

ప్రతిపౌరుడూ ఎన్నికల్లో పోటీ చేయగల వీలుతో ఎన్నికల నిబంధనలు మార్చబడాలని కూడా పూజ్య కరపాత్రజీ అన్నారు. ప్రస్తుతంధనికులు మాత్రమే ఎన్నికల్లో పోటీచేయగల్గుతున్నారు.

ఢిల్లీలో జరిగిన ముస్లిం సమ్మేళనంపై వ్యాఖ్యానిస్తూ దానివల్ల దేశంలో మత ద్వేషం పెచ్చు పెరుగుతుందన్నారు.

రామరాజ్య పరిషత్తు మత సంస్థ కాదనీ ప్రతి వారూ తమ మతాన్ని అనుసరించుకొనే అవకాశం హక్కు, స్వాతంత్ర్యం ప్రతివారికీ ఉండాలనే కోరుతుందనీ కరపాత్రజీ అన్నారు.

గోహత్యా నిరోధక బిల్లు

త్వరలో ఆమోదించాలని నగర కాంగ్రెసు కమిటీ అభ్యర్థన

హైద్రాబాదు, జూన్ 14

గోహత్యా నిరోధక బిల్లును త్వరలో ఆమోదించాలని హైద్రాబాదు నగర కాంగ్రెసు కమిటీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరింది.

ఈ విషయమై నగర కాంగ్రెసు కమిటీ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యకు కూడ ఒక నివేదికను సమర్పించనున్నది.

గోహత్యను నిరోధించాలని సనాతన ధర్మమహాసభాంగణంలో ఒకరి తర్వాత ఒకరు నిరాహార దీక్షలను బూనుచూ ఉద్యమాలు చేయుట నగరములోని కాంగ్రెసు వర్గాలకు బాగా తెలుసు. సాధారణ ఎన్నికలు సమీపించుచున్నందున యీ విషయములో ప్రభుత్వముతక్షణచర్యతీసుకోవాలనికాంగ్రెసువారుభావిస్తున్నారు.

నిజామాబాదు, సిర్పూర్, డోర్నకల్, తదితర ప్రాంతాలలో కూడ నిరాహారదీక్షలు జరుపబడుచున్నట్లు యిచటికి వార్తలు చేరినవి. డోర్నకల్‌లో 25 గురు స్త్రీలతో సహా 50 మంది జూన్ 6 న 24 గంటలపాటు నిరాహారదీక్ష బూనారట.

హుస్మత్‌గంజ్ (సుల్తాన్ బజార్)లో 15-6-61 గురువారం సాయంత్రం 6-00 గంటలకు జరిగే బహిరంగ సభలో శ్రీ శంకర్‌రావు దేవుగారు ఉపన్యసించెదరు.

గోపాలన్ నిరశన దీక్షా విరమణకు సలహా

న్యూఢిల్లీ, జూన్ 14

తొమ్మిది రోజులనుండి నిరశన దీక్షను కొనసాగిస్తున్న శ్రీ ఎ. కె గోపాలన్‌ను దీక్షా విరమణ చేయవలసినదిగా సలహా ఇమ్మని కేరళ కమ్యూనిస్టు పార్టీకి భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యాలయం సలహా ఇచ్చినదని తెలుస్తున్నది.

నేటి ఉదయం టెలిఫోన్ ద్వారా ఈ సలహా ఇవ్వబడిన దట.

నిర్బంధోచిత విద్యాపథకం

వివరాల ప్రకటన జరుగనందున తల్లిదండ్రుల ఆందోళన

హైద్రాబాదు, జూన్ 14

రాష్ట్రములో నిర్బంధోచిత ప్రాథమిక విద్యా పథకం అమలు విషయమై క్రమంగా వివరాలు తెలియనందున ప్రజల్లో ఒకవిధమైన ఆందోళన ద్యోతక మగుచున్నది.

నిర్బంధోచిత ప్రాథమిక విద్యా పథకం యీ విద్యాసంవత్సరం నుండే అమలు జరుగుతుంది కాని యింత వరకు అదనముగాయెన్ని పాఠశాలలు తెరువబడుచున్నవో వివరాలతో కూడిన ప్రకటన యేదియూజరుగలేదు. విద్యాశాఖ పథక వివరాలను పత్రికల ద్వారా ప్రకటించగలదని భావించబడుచున్నది. కాని యింత వరకు అట్టి ప్రకటనలేవీ జరుగలేదు. ఉన్న పాఠశాలల్లో పిల్లలకు స్థలం దొరకక తల్లిదండ్రులు తమ పిల్లల నెచట చదువవేయాలో తెలియని పరిస్థితిలోనున్న యీ సమయంలో అట్టి ప్రకటనయెంతైనా అవసరం పథక విజయానికి పిల్లల తల్లిదండ్రులు, పోషకులు సహాయపడాలంటే వారికి పథక వివరాలను సమగ్రంగా తెలియజేయాలి.

శ్రీ ఎన్.చంద్రశేఖరరెడ్డి

రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శిగా ఎన్నిక

హైద్రాబాద్, జూన్ 14

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ 1961-62 సంవత్సరానికై నూర్గురు సభ్యుల కౌన్సిల్‌ను ఎన్నుకున్నది. 25 సభ్యుల కార్యవర్గాన్ని 8మంది సభ్యులతో కూడుకున్న సెక్రెటేరియట్‌ను ఏర్పరచుకున్నది. రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ ఎన్. రాజశేఖర రెడ్డిని కార్యదర్శిగా ఎన్నుకున్నది. శ్రీ రెడ్డి కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్. సంజీవరెడ్డి తమ్ముడు.

వచ్చే ఎన్నికలకు అభ్యర్థులు

నాల్గునియోజక వర్గాలకై కృష్ణా డి-సి- సి- తీర్మానం

బందరు, జూన్ 14

కాంగ్రెసు కార్యాలయమందు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మేకా రంగయ్యప్పారావు (ఎం.ఎల్.ఏ.) అధ్యక్షతను 12వ తేదీన జరిగిన కార్యవర్గ సమావేశములో వచ్చేఎన్నికలకు గన్నవరంనియోజకవర్గమునుండి శ్రీ పాతూరి కృష్ణమూర్తి, కంకిపాడు నుండి శ్రీ చెన్నుపాటి రామకోటయ్య నందిగామనుండి శ్రీ బండిపతయ్యలను కాంగ్రెసు అభ్యర్థులుగా నుంచుటకు సిఫార్సుచేస్తూ తీర్మానించబడింది. మైలవరం నియోజక వర్గంనుండి శ్రీ దగ్గుమిల్లి మధుసూదనరావు, శ్రీ మల్లెల అనంతపద్మనాభరావు, శ్రీ పేదర్ల వెంకటసుబ్బయ్యల పేర్లను ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి పంపుచూ వారే తగినవారనియే తీర్మానించవలసినదిగాకూడా కోరారు. (స్వ. వి.)

వడదెబ్బకు 53గురి మృతి

గయ, జూన్ 14

మే 14నుండి ఈనెల 4వ తేదీలోగా గయ జిల్లాలో 53 మంది వడదెబ్బకు గురై చనిపోయారట.

ఓరాంగ్ తోటలో కార్మికులపై కాల్పులు

ఒకని మృతి, మరో 11 మందికి గాయాలు

తేజ్‌పూర్, జూన్ 14

తేజ్‌పూర్‌కు 18 మైళ్ళ దూరానగల ఓరాంగ్ తేయాకు తోట ప్రాంతములో నిన్న ఉదయము పోలీసు కాల్పులు జరిగి ఒకరు చనిపోయారు, 11 మంది గాయపడ్డారు.

గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి తీవ్రముగా ఉంది..

నకిలీ వస్తువులను స్వాధీనము చేసుకోడానికై పోలీసులు కార్మికుల ఇండ్లపై దాడిచేసి 6 గురిని అరెస్టు చేశారు. కొందరు పోలీసులమీద సాయుధముగా దాడిచేసి అరెస్టయిన వారిని విడిపించుకున్నారు. ఇద్దరు పోలీసులు గాయపడ్డారు.

ఈ సంఘటనకు కారకులైన ముగ్గురు నాయకులకు ఆపిమ్మట మంగల్ డాయినుండి వచ్చిన పోలీసు బలగం అదుపులోకి తీసుకుంది.

నిన్న ఉదయము మళ్ళీ 66 గురు అరెస్టుచేయబడి ఓరాంగ్ ఇన్‌స్పెక్షన్ బంగ్లాకు తీసుకు పోబడుతుండగా 500 మంది జనమువచ్చి లాఠీలతో దాడిచేసి అరెస్టయిన వారిని విడిపించుకొని పోజూచారు. వాళ్ళు రాళ్ళు కూడా రువ్వినట్లు తెలుస్తున్నది. పోలీసులు బాష్పవాయువును ప్రయోగించి కొద్దిగా లాఠీఛార్జి చేశారు.

పోలీసులు స్వాధీనపరచుకున్న నకిలీ వస్తువుల్ని పోలీసులనుండి ఊడలాగుకొని జనసమూహ దౌర్జన్యానికి తలపడగా పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒకరు మరణించారు, 11 మంది గాయపడ్డారు.

ప్రస్తుతము పరిస్థితి ప్రశాంతంగానే ఉంది.

అడిషనల్ జిల్లామేజస్ట్రేట్ యీ కాల్పులపై విచారణ జరుపడానికి నియమింపబడ్డారు.

బ్రిటన్‌లో భాషాబోధన పద్ధతులు

హైదరాబాదు అధ్యాపకుడు శ్రీ కుమార్ ప్రశంస

లండన్, జూన్ 14

"నేను వ్రాస్తున్న పుస్తకానికి కావలసిన సరంజామా అంతా ఒక బ్రిటనులో మాత్రమే దొరికినది. విదేశ భాషగా ఇంగ్లీషును బోధించడంలో ఇప్పటికంటే వాస్తవిక దృష్టిని అవలంబించడము అవసరము. ఈ దేశములో ఆ అంశముపై నేను జరిపిన చర్చలు చాలా ప్రయోజనకరమైనవి" అన్నారు హైదరాబాదు ఉస్మానియా విశ్వవిద్యాలయము ఆంగ్ల విభాగము ప్రధానాధ్యాపకుడు ఆచార్య ఎస్. కె. కుమార్. బ్రిటిష్ కౌన్సిల్ సౌకర్యముతో ఇప్పుడు బ్రిటన్‌లో సాహిత్యములో సమకాలీన విమర్శలపై తను వ్రాయదలుచుకున్న గ్రంథానికి కావలసిన వివరాలను సేకరించుతున్నారు. 1953లో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయములో డాక్టరేటు పొందారు శ్రీ కుమార్.

ఎం.పి. కమ్యూనిసుపార్టీ

భోపాల్, జూన్ 14

వచ్చే జనరల్ ఎన్నికలలో మధ్యప్రదేశ్ యొక్క 288 స్థానాల శాసన సభలోని 70 స్థానాలకు మధ్యప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ పోటీచేయగలదు.

పాకిస్తాన్ వార్తాసంస్థ

కరాచి, జూన్ 14

పాకిస్తాన్‌లోని పురాతన న్యూస్ ఏజెన్సీ అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ పాకిస్తాన్ ఆర్థిక స్థితిగతుల విచారణకు పాకిస్తాన్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈవార్తాసంస్థ లెక్కల పాకిన్ ఆడిటర్ జనరల్ పరిశీలిం డు.

ఎక్సైజు ఉద్యోగుల సంఘం

యేర్పాటుచేసుకొనుటకు జూన్ 25న ఎక్సైజు ఉద్యోగుల సమావేశం

హైద్రాబాద్, జూన్ 14

నేటిఉదయం రాంకోటులో జరిగిన ఎక్సైజు ఉద్యోగుల సమావేశంలో ఎక్సైజు ఉద్యోగుల సంఘాన్ని యేర్పాటుచేయుటకు నిశ్చయమైంది. ఆంధ్రప్రదేశ్ గీత పారిశ్రామికుల సహకార సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ ఎం. బుచ్చయ్య సమావేశాని కధ్యక్షత వహించారు.

సంఘము నేర్పాటుచేయు విషయాలను చర్చించి సంఘాన్ని నెలకొల్పుటకు జూన్ 25న ఎక్సైజు ఉద్యోగుల సమావేశాన్ని రాంకోట్‌లోని తిలక్ స్మారక హాల్‌లో యేర్పాటుచేయుటకుకూడ నేడునిర్ణయమైంది. ఆరోజు శ్రీజి. వెంకటస్వామి (ఎం.ఎల్.ఏ.) అధ్యక్షతన సమావేశం జరుగుతుంది.

దుబ్బాక సమితి

అధ్యక్షునిగా శ్రీ సోమేశ్వర రావు యేకగ్రీవ యెన్నిక

సిద్దిపేట, జూన్ 14

గత రెండు మాసములనుండి చాల తర్జన భర్జనలను కలుగజేసిన దుబ్బాక సమితి అధ్యక్షపదవి ఎన్నిక ఈ నెల 12 వ తేదీన జరిగినది. చివరకు శ్రీ సోమేశ్వరరావు ఏకగ్రీవంగా యెన్నుకోబడినారు.

ఒరిస్సా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టి సమావేశం

కటక్‌కు ఎ.ఐ.సి.సి. కార్యదర్శి రాజగోపాల్ ప్రయాణం

న్యూఢిల్లీ, జూన్ 14

జూన్ 16 వ తేదీన జరుగబోయే ఒరిస్సా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టి ప్రథమ సమావేశంలో పాల్గొనడానికి ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శులలో ఒకరగు శ్రీ. రాజగోపాల్ రేపు కటక్‌కు వెళ్ళుతున్నారు. ఒరిస్సాలో నూతన మంత్రివర్గ నిర్మాణానికై ఒరిస్సా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టి ఈ నెల 18 వ తేదీన నాయకుని ఎన్నుకోగలదు.

కటక్‌కు సాదిక్ అలి వెళ్ళవలసి ఉండెను కాని స్వల్ప అస్వస్థత కారణంగా అతను వెళ్ళడంలేదు.

"భారతీయసంస్కృతి కొన్ని ఘట్టాలు" అను నంశంపై మరాఠి గ్రంథ సంగ్రహాలయంలో డా॥ ఎన్. జి. నందపూర్‌కర్ స్మారకోపన్యాసాలను ప్రఖ్యాత చరిత్రకారుడు డా॥ రాధాకుముద్ ముఖర్జీ జూన్ 15 సాయంత్రం 6-30 గంటలకు ప్రసంగిస్తారు.

రాష్ట్రపతికి, ఉపరాష్ట్రపతికి మాస్టర్ తారాసింగ్ లేఖ

న్యూఢిల్లీ, జూన్ 14

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ వ్రాసిన లేఖలో పంజాబీ సూబా నిర్మాణానికై వారి సుహృద్భావాన్ని వినియోగించవలసిందిగా కోరాడు.

కాంగో అధికారులచే భారత ఉద్యోగి నిర్బంధం

లియోపాల్డువిల్లి, జూన్ 14

భారత రాయబార కార్యాలయ ఉద్యోగి వి. రామన్‌ను కాంగో అధికారులు కొన్ని గంటలపాటు నిర్బంధంలో ఉంచి వదలివేశారు.

నేషనల్ ఫిజికల్ లేబరేటరీ డైరెక్టర్ డా॥ కృష్ణన్ మృతి

న్యూఢిల్లీ, జూన్ 14

నేషనల్ ఫిజికల్ లేబరేటరీ డైరెక్టర్ పద్మభూషణ డా॥ కె. ఎస్. కృష్ణన్ గుండెపోటుతో నేటి తెల్లవారుజామున 12.30 లకు చనిపోయారు.

మంగళవారంనాడు కూడా డా॥ కృష్ణన్ కార్యాలయానికి హాజరు అయ్యారు. దాదాపు అర్ధరాత్రివరకు ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడుతూనే ఉన్నారు. ఆతరువాత గుండెపోటు వచ్చింది. వెంటనే ఆయన వైద్య సహాయం అందేలోపునే మరణించారు.

డా॥ కె. ఎస్. కృష్ణన్ వయస్సు 69. ఈ ఉదయం 11 గంటలకు నిగమబోధ ఘట్టం వద్ద అంత్యక్రియలుజరుపబడ్డాయి.

ఉదయంనుండి పలువురు ఆయన ఇంటికి వెళ్ళి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ, హోంమంత్రి శ్రీ లాల్ బహదర్ శాస్త్రి, పరిశ్రమలమంత్రి డా॥ బి. గోపాలరెడ్డి, సాంస్కృతిక వ్యవహారాలమంత్రిత్వశాఖ కార్యదర్శి డా॥ ఎం. ఎస్. థాకర్ మున్నగువారు శ్రద్ధాంజలి సమర్పించారు.

నేషనల్ ఫిజికల్ లేబరేటరీలన్నీ నేడు మూసివేయబడ్డాయి.

డా॥ కృష్ణ మృతిపట్ల సంతాపసూచకంగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కార్యాలయం కూడా మూసివేయ బడింది.

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్, ప్రధాని శ్రీ నెహ్రూ, శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన మండలి, శాస్త్రీయ పరిశోధనా సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖల తరపున డా॥ కె. ఎస్. కృష్ణన్ భౌతిక కాయంపై పుష్పగుచ్ఛాలుంచబడినాయి. డా॥ హోమిభాభా, డా॥ ఎం. ఎస్. థాకర్‌లు కూడా పుష్పమాలలు వేశారు.

డా॥ కె. ఎస్. కృష్ణన్ భారతీయ శాస్త్రజ్ఞుల్లో ప్రథమ శ్రేణి వ్యక్తి. ఆయన జాతీయాచార్యపదవికి 1958 ఆగస్టులో ప్రతిపాదింపబడ్డారు. ఆయన కృషిని గమనించి రాష్ట్రపతి పద్మభూషణ బిరుదు నిచ్చారు. డా॥ కృష్ణన్ ప్రఖ్యాత నోబెల్ బహుమానగ్రహీత డా॥ సి. వి. రామన్‌శిష్యుడు. ఆయన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సభ్యుడు కూడా.

కాంగో పార్లమెంటు సమావేశాని కేర్పాట్లు

లియొపాల్డువిల్‌లో గిజెంగా

ప్రభుత్వ మంత్రుల సంప్రదింపులు

లియొపాల్డువిల్, జూన్ 14

తూర్పుకాంగోలో లుముంబా అనుకూల ప్రభుత్వం (అంటోనీ గిజెంగా ప్రభుత్వము)లోని యిద్దరు మంత్రులు లియొపాల్డువిల్‌కు వచ్చి సంప్రదింపులు జరుపుతున్నారని ఐక్యరాజ్య సమితి ప్రతినిధి ఒకరు చెప్పారు.

కాంగో పార్లమెంటు సమావేశం ఏర్పాటుగురించి యీ చర్చలుజరుగుతున్నట్లుఅభిజ్ఞులుతెలుపుతున్నారు.

స్టేన్లివిల్ ప్రభుత్వములోని కార్మిక మంత్రి, రవాణా వ్యవహారాలమంత్రి ఇప్పుడులియొపాల్డువిల్‌లో ఉన్నారు.

బెర్లిన్ చలనచిత్రోత్సవం

న్యాయనిర్ణేతగా శ్రీ సత్యజిత్ రే

బెర్లిన్, జూన్ 14

జూన్ 23 నుండి జూలై 5 వరకు పశ్చిమ బెర్లిన్‌లోజరిగే చలనచిత్రోత్సవాలకు హాజరై న్యాయనిర్ణేతగా పనిచేయడానికి శ్రీసత్యజిత్ రే(ఇండియా) నిర్ణయింపబడ్డారు. మరో 8 మంది నిర్ణేతలు కూడా ఉంటారు.

ఈ చలన చిత్రోత్సవానికి 45దేశాల నుండి చిత్రాలు పంపబడుతున్నాయి ఈ చిత్రాల్లో "అపూరాస్" కూడా ఒకటి.

చలనచిత్రోత్సవానికి అంతర్జాతీయ పరిగణన

కేంద్ర సంఘం సమావేశంలో

డాక్టర్ కేస్కర్‌చే వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 13

ఏటేటా వివిధ దేశాలలో జరిగే చలన చిత్రోత్సవాలకు పరిగణన యిచ్చే ఫిల్మునిర్మాతల సంఘాల అంతర్జాతీయ సమాఖ్య యీ ఏడాది భారతదేశములో జరిగే అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలకి పరిగణన యిచ్చింది. ఈ వాళ్ళ యిక్కడ జరిగిన యీ ఉత్సవ కేంద్ర సంఘము తొలి సమావేశములో కేంద్ర సమాచార, రేడియో శాఖామంత్రి డా॥ బి. వి. కేస్కర్ యీ విషయము వెల్లడించారు. ఈ సమావేశానికి ఈయనే అధ్యక్షత వహించారు.

చిత్ర నిర్మాతల సంఘాల అంతర్జాతీయ సమాఖ్య పరిగణన లభించడము వల్ల, యీ ఉత్సవము ప్రతిష్ఠ పెరుగుతుందనీ, యీ ఏటి అనుభవాన్ని బట్టి, యికముందు యీ ఉత్సవాలను ఎప్పుడెప్పుడు జరిపించాలో ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ డా॥ కేస్కర్ అన్నారు. ఈ ఉత్సవములో ఉత్తమ చిత్రాల పోటీ ఆంటూ వుండదనీ, అయితే యీ ఉత్సవములో పాల్గొన్నందుకు పరిగణనగా ఆయా చిత్రాలకు పతకాలు బహూకరించబడతాయని ఆయన తెలియజేశారు.

ఢిల్లీ, కలకత్తా, మద్రాసు, బొంబాయి నగరాలలో యీ ఉత్సవము జరిగే తేదీలను యీ సంఘము ఆమోదించింది. ఢిల్లీలో యీ ఉత్సవము 1961 అక్టోబరు 27 నుంచి నవంబరు 2 వరకూ జరుగుతుంది, చిత్రాలు కలకత్తాలో నవంబరు 1 నుంచి 7 వరకూనూ, మద్రాసులో నవంబరు 6 నుంచి 11 వరకూనూ, బొంబాయిలో నవంబరు 11 నుంచి 17 వరకూనూ ప్రదర్శించబడతాయి.

ఈ ఉత్సవములో పాల్గొనడానికి ఆస్ట్రేలియా, బల్గేరియా, కెనడా, జెకోస్లావేకియా, ఫ్రాన్సు, తూర్పు జర్మనీ, పశ్చిమ జర్మనీ, ఘనా, మలయా, మంగోలియా, న్యూజిల్యాండ్, పోలండు, రుమేనియా, స్వీడన్, నెదర్లాండు, వియట్‌నామ్ రిపబ్లిక్, వియట్‌నామ్ ప్రజాస్వామిక రిపబ్లిక్, యుగోస్లావియా దేశాలు అంగీకరించాయని డా॥ కేస్కర్ తెలియజేశారు. మరికొన్ని దేశాలు కూడా పాల్గొనవచ్చునని, ప్రతి దేశమూ రెండు కథా చిత్రాలనూ, రెండు చిన్న చిత్రాలనూ పంపుకోచ్చునని ఆయన చెప్పారు.

కలకత్తా, బొంబాయి, మద్రాసు నగరాలలో ఫిల్ము ప్రదర్శనలకు తగు ఏర్పాట్లు చేసేందుకు గాను ఆయా కేంద్రాలలో ప్రాంతీయ సంఘాలను నియమించ నిర్ణయించబడింది.

ఆ సంఘాలలో రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులూ, ఫిల్ము పరిశ్రమ ప్రతినిధులూ సభ్యులుగా వుంటారు. ఈ సమావేశానికి హాజరైన వారిలో శ్రీ కృష్ణ కృపలానీ, రేణూ ముఖర్జీ, శ్రీ జగత్ నారాయణ్, శ్రీ విమల్ రాయ్, శ్రీ పి. సి. సాన్, శ్రీ అజిత్‌బోస్, శ్రీ కె. శ్రీనివాసన్, శ్రీ డి. పాత్రామాణిక్, శ్రీ ఐ. కె. మీనన్ కేంద్రసమాచార, రేడియో శాఖామంత్రి పార్లమెంటరీ కార్యదర్శి. శ్రీ సర్దార్ సింగ్ వున్నారు.

.....

శ్రీ మీనన్ ఢిల్లీ ప్రయాణం

జెనీవా, జూన్ 14

భారత రక్షణ మంత్రి, జెనీవాఅంతర్జాతీయ సమావేశంలో భారత ప్రతినిధివర్గ నాయకుడునగు శ్రీ వి. కె. కృష్ణమీనన్ యీవేళ విమానములో ఢిల్లీకి బయలుదేరారు.

ప్లవ సం॥ నిజ జ్యేష్ఠ శు॥ విదియ
వ. 1-42 పునర్వసు పూర్తి
సా. వ. 5-44 మొ॥ 7-30 వరకు
(శాలివాహన శకము: 25-3-1883)
15-6-1961 గురువారము

"పాపెఱుఁగుఁ బాము కాళులు ధీమంతుం డెఱుఁగ నేర్చు ధీసాక్షిత్వ శ్రీ మంతుఁ బరమపురుషుని ధీమల నిర్మోచనంబు తెఱుగు నెఱిఁగినన్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

15 జూన్ 1961

గురు వారము

కెయిరో సన్నాహక సమావేశం

ప్రపంచ రాజకీయాలను కూటముల సుడిగుండాల నుండి కాపాడడానికి మూడో శక్తిగా తటస్థ రాజ్యాలు రూపొందే అవకాశాలు గోచరిస్తున్నాయి. ఈ మధ్య యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో, ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్‌లు ప్రతిపాదించిన తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సమావేశానికి సన్నాహాలన్నీ కెయిరో సమావేశంలో జరిగినవి. ఈ సన్నాహక సమావేశంలో అల్జీరియా ప్రతినిధివర్గం కూడా పాల్గొనడం ఒకవిశేషమే. మొత్తం 21 దేశాలవారు కెయిరోలో సమావేశమై 8 దినాలపాటు తుర్రుంగా చర్చలు జరిపి తటస్థరాజ్యాల శిఖరాగ్ర సమావేశం యుగోస్లావియాలో సెప్టెంబరు 1న జరపాలని నిర్ణయించినారు. భారత ప్రభుత్వం తరఫునకూడా ప్రతినిధి యీ సమావేశంలో పాల్గొన్నారు.

తటస్థరాజ్యాల శిఖరాగ్ర సమావేశంకొరకు యీ సన్నాహక సమావేశంలో తయారు చేయబడిన అజెండాలోని అంశాలు క్రొత్తవేమీ కావు, కూటమి రాజ్యాలు యీనాటికీ కొట్టు మిట్టాడుకుంటూ విఫల చర్చలు సాగిస్తున్న అనేక క్లిష్ట సమస్యలు యీ అజెండాలో చేర్చబడి ఉన్నాయి. సహజీవన సిద్ధాంతం, ఇతర రాజ్యాల ఆంతరంగిక వ్యవహారాల్లో ఎలాటి ప్రమేయము పెట్టుకోకపోవడం, సంపూర్ణ నిరాయుధీకరణ మున్నగు అంశాలన్నీ నిజంగా చెప్పుకోవాలంటే తటస్థరాజ్యాల పరిష్కార స్థాయిలోని సమస్యలు కావు. ప్రపంచశాంతి సాధించబడాలనీ, అణ్వస్త్రాల నిషేధం జరగాలనీ, కూటమి రాజకీయాలు ఆధారంగా ప్రపంచ సమస్య లుత్పన్నం కారాదనీ నెత్తిన నోరుంచుకొని తటస్థ రాజ్యాలు, బడుగురాజ్యాలు ఎంత అభ్యర్థిస్తే మాత్రం కూటమి రాజకీయాల నాయకులకు చెవి యొగ్గే అవసరం రావడంలేదు. అందుకని అగ్రరాజ్యాల కపట నాటకాలు యథాస్థాయిలో యథారీతిలో సాగిపోతూనే ఉన్నాయి. ఇటీవలి వియన్నా చర్చలు యిందుకు ఉదాహరణగాతీసుకోవచ్చు. అమెరికాలో ఐసెన్‌హోవర్ హయాంమారి కెన్నడీహయాం వచ్చిన పిమ్మట అమెరికా—రష్యాల సంబంధాలు బాగుపడి ప్రపంచ తీవ్రత తగ్గుతుందని చాలమంది భావించారు. ఆ ఆశతోనేవియన్నాలో జరిగిన కృశ్చేవ్-కెన్నడీ చర్చల పట్ల ఎంతో ఆసక్తి కనబరిచారు. కాని ఫలితం ఏమైంది? ప్రపంచ రాజకీయ కాపట్యంలోని యథాస్థితి ఏమీ మారలేదు. వియన్నా చర్చలు ప్రయోజనకరంగా ఉన్నాయని మొట్టమొదటి ప్రకటన వెల్వడింది. ఆపిమ్మట కెన్నడీ చేసిన వివరణమాత్రం ఉత్సాహాన్నంతా భగ్నం చేసింది. వియన్నా చర్చల్లో ఒకనిర్ణయం జరుగలేదట, సదుపాయాలు ఇవ్వడంగాని, పుచ్చుకోవడం గాని సంభవించలేదట. ఏదో జరిగినట్లు నటించడమూ లేదట. అంటే వియన్నా చర్చల సారాంశం హళ్ళికి హళ్ళి సున్నకు సున్న అన్నమాట. ఇందులో ఇంకొక విచిత్రమేమిటంటే, వియన్నా చర్చలపై రష్యానుండి వెల్వడే ప్రకటనలు సుముఖధోరణిలోను, అమెరికా నుండి వెల్వడే ప్రకటనలు విముఖధోరణిలోను ఉంటున్నాయి. తరువాత కెన్నడీ మాక్మిలన్‌తో సంప్రదించి చేసిన ప్రకటనలో బెర్లిన్ ప్రమేయం కనిపిస్తున్నది. ఇంతకూ వియన్నా చర్చలు బెర్లిన్ సమ్యస ఆధారంగా విఫలించలేదుకదా అనిపిస్తున్నది. ఇన్నాళ్ళనుండీ సంభవిస్తున్న అనుభవాన్నిబట్టిచూస్తేప్రపంచ సమస్యకానీ అమెరికా- రష్యాలకు వదిలితే పరిష్కారం కాదు అని నిర్ధారణ అవుతున్నది.

ఇటువంటి వాతావరణంలో జరిగే తటస్థరాజ్యాల శిఖరాగ్ర సమావేశపు విలువ చాలగొప్పది. ఐక్యరాజ్య సమితివ్యవస్థ, దాని పాత్ర, దాని తీర్మానాల అమలును గురించిన ఒక అంశం అజెండాలో చేర్చబడినట్లు ప్రకటించబడింది. ఈ అంశం విజయవంతంగా కూలంకషంగా సమీక్షించబడి నిర్ణయాలు తీసుకోడమే జరిగితే అగ్రరాజ్యాల ప్రవర్తనల్ని సరిజేయగల సత్తాగల సంస్థగా ఐక్యరాజ్య సమితిని రూపొందించడానికి పూనుకోవాలి. ఇప్పుడు ఐక్యరాజ్య సమితిలోకూడా కూటమి రాజ్యాల సంఖ్యకన్న తటస్థరాజ్యాలసంఖ్య హెచ్చినట్లు భావించగల వాతావరణమున్నది. ఐక్యరాజ్య సమితిని తటస్థరాజ్యాల ఆశయాల నిర్వహణసంస్థగా మార్చగల పని చేపట్టిననాడే ప్రపంచ ఉదిక్తతలు సడలగలవు. అంతవరకూ ఎన్ని శిఖరాగ్ర సమావేశాలైనా ఒక్కటే. బలగర్వంతో, అస్త్ర శస్త్ర మారణశక్తివల్ల ఏర్పడిన ధీమాతో 'నువ్వానేనా' అటూ నిలబడే రాజ్యాలకు సమస్యల్ని వదలి "మీరే పరిష్కరించుకొని మాకింత ప్రపంచ శాంతిని ప్రసాదించండి" అంటూ కూర్చుంటే అగ్రరాజ్యాలు అగ్రరాజ్యాలుగనే నిలవడం తటస్థరాజ్యాలుమాత్రం భిక్షుక రాజ్యాలుగా క్రమంగా మారిపోతుండడం ప్రపంచశాంతి ఎప్పుడూ కుందేటి కొమ్ము కావడంతప్ప ఫలిత మింకేమి ఉంటుంది?

అందువల్ల తటస్థరాజ్యాల శిఖరాగ్రసమావేశం ఐక్యరాజ్య సమితిని ఒక సమర్థవంతమైన సమర్థనీయమైన సంస్థగా తయారుచేయగల పూనికి వహించాలి. ఒకే ఒక ప్రపంచ వ్యవస్థగాఉన్న సమితిని అగ్రరాజ్యాలకూటమి రాజకీయ నాటకాల వేదిక కాకుండా జాగ్రత్తపడుతూ దానిపాతను, దాని వ్యవస్థను నిర్వచించాలి.

అగ్రరాజ్యాలముందు తటస్థరాజ్యశక్తి ఎంతవరకు తలయెత్తి నిలిచి శాసించగలదో వేచిఉండి చూదాం. అందుకని తటస్థరాజ్యాల శిఖరాగ్ర సమావేశం దృఢచిత్తంతో, అర్థిక ఔదార్యత్వ భావాలను కొంతసేపు మరచిపోయి ఆలోచించి ప్రపంచశాంతి స్థాపనకు ఒక్కడుగైనా ముందుకు వేయించగలగాలని మా ఆకాంక్ష.

ఉస్మానియా బి.టెక్, ఎం.ఎస్సి, ఎం. ఏ. ఫలితాలు

హైద్రాబాద్, జూన్ 14

ఉస్మానియా యూనివర్సిటీ బి. టెక్, ఎం. ఎస్సి (సి) బాటనీ, ఎం. ఎస్సి (ఫైనల్) కెమిస్ట్రీ, ఎం.ఏ. హిందీ, ఎం ఏ. (పి)పొలిటికల్ సైన్స్, తెలుగు ఫలితాలు దిగువ ఇవ్వబడుతున్నాయి:

బి. టెక్.

ప్రథమ సంవత్సరం

ప్యాసైనవారు: 1 3 4 5 6 7 9 14 15 18 19 21 23 25 26 27 28.

10 13 ఇంగ్లీషుకాంపోజిషన్‌లో, 11 16 లెక్కల్లో, 12 20 కెమిస్ట్రీలో, 24 ఫిజిక్స్‌లో తప్పారు. 30 కంప్లీటు చేశారు.

ద్వితీయ సంవత్సరం

ప్యాసైనవారు: 31 32 35 37 38 39 40 41 42 43 44 45 46 48 49 51 54.

50 కెమిస్ట్రీలో, 52 లెక్కలు, కెమిస్ట్రీలో తప్పారు.

తృతీయ సంవత్సరం

ప్యాసైనవారు: 57 59 62 63 64 65 66 67 69 70 72 74 78 79 81 82 83 84 85 86 87 89 90 91 92 93 94 97 101 2 3.

నాల్గో సంవత్సరం

ద్వితీయ శ్రేణి: 105 6 7 8 9 10 11 12 15 17 18 19 20 21 23 24 25 26 27 28 29 30.

ఎం. ఎస్సి

సివియన్ బాటనీ

1 2 3 4 5 6 7 8 9 10 11 13 14 15 16 18 19.

ఫైనల్ బాటనీ

మెరిట్ వారిగా ప్రథమ: (148 149) (విద్యావతి, మొహియుద్దీన్ ముబషర్) 144 కుమారి రేణుక.

ద్వితీయ శ్రేణి: 140 41 42 45 46 47 50.

తృతీయశ్రేణి: 135 36 37 38 39 43.

ఫైనల్ కెమిస్ట్రీ

157 రేణుకా పద్మినీ నాయుడు, 153 ఎం. రాజ్‌రెడ్డి, 159 మహ్మద్ వహీయుద్దీన్‌రూమి, 168 కె. ఆర్. విజయలక్ష్మి, 158 మహ్మద్ మజహరుద్దీన్, 160 నాగభూషణరావు.

ద్వితీయ శ్రేణి: 151 52 54 55 56 61 62 63 64 65 66.

ఎం. ఏ.

సివియన్ హిందీ

301 నుండి 321 వరకు 23 24 26 27 28 31 32 33 34 35 37.

ఫైనల్ హిందీ

మెరిట్ వారిగా ప్రథమ శ్రేణి: 39 వేదప్రకాశ్ శర్మ, 33 దినకర్ దేశ్‌పాండే, 35 కాశీల్ కేట్కర్, 52 కమలా కేట్కర్, 27 అనంత కమల్ నాథ్.

ద్వితీయ శ్రేణి: 28 29 30 31 32 34 36 37 38 40 43 45 49 57 58.

తృతీయ శ్రేణి: 41 42 44 48 50 53 55 59.

సివియన్ పొలిటికల్ సైన్స్

622 23 24 25 26 27 28 29 30 31 32 34 35 36 38 39 40 41 42 43 44 45 46 47 48 49 50 51 54 56 57 61 62 64 66 68 69 71.

ఫైనల్ పొలిటికల్ సైన్స్

ద్వితీయశ్రేణి: 205 8 17 20 21.

తృతీయశ్రేణి: 203 6 7 9 10 11 15 16 22.

సివియన్ తెలుగు

365 67 నుండి 88 వరకు 91 94 97 99 401 2 3 4 5 8 9 10 11 15 18 22 23 25 28 30 32 33 36 40.

నదీజలాల వివాదంపై డా॥ లోహియా అభిప్రాయం

హైదరాబాదు, జూన్ 14

ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర మైసూరు, ఒరిస్సా రాష్ట్రముల మధ్య నదీజలాల పంపిణీ విషయంలో ఏర్పడిన వివాదాన్ని బాగా పరిశీలించి చూస్తే భారత రాజకీయ నాయకులు, ప్రభుత్వము ప్రాంతీయ దృక్పథాలతో దేశాన్ని విభజించే ఆలోచనలో వున్నట్లు తోస్తున్నదని సోషలిస్టు పార్టీ నాయకుడు డా॥ రామమనోహర లోహియా తమ అభిప్రాయాన్ని వ్యక్తము చేశారు.

ఈ సందర్భములో ప్రజల దృష్టిలోనూ, వారి మనస్సులలోనూ అనుమానాలు తలెత్తడానికి వారు ఉద్రేకపూరితులుకావడానికి ఆస్కారమేర్పడుతున్నది. భాష, కులమతతత్వాలు మొదలైనవి ప్రజలలో ప్రబలటానికి యీ వాతావరణము దోహదం చేస్తున్నదని ఆయన అన్నారు. భారత రాజకీయ నాయకులు, దేశ ప్రజలలో జాతీయ భావాలు క్షీణించేందుకు, దానిస్థానే హిందూ, ముస్లిం, తెలంగాణా ఆంధ్ర అనే భేదభావాలు అవతరించడానికై కృషిచేయడం విచారకరమని డా॥ లోహియా పేర్కొన్నారు.

సర్ జేమ్స్ రాబర్ట్‌సన్

కామన్వెల్త్ ఇన్‌స్టిట్యూట్

అధ్యక్షుడుగా నియామకం

లండన్, జూన్ 14

కామన్వెల్త్ ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షుడుగా సర్ జేమ్స్ రాబర్ట్‌సన్ నియమితులైనట్లు జూన్ 7 వ తేదీన వెలువడిన బ్రిటిష్ విద్యాశాఖ ప్రకటనలో ఉన్నది. దంకీ ప్రభువు తరువాత సర్ జేమ్స్ ఈ పదవికి నియమితులైనారు. వయస్సు 61 సంవత్సరాలు స్వతంత్ర నైజీరియాసమాఖ్య మొదటి గవర్నర్ జనరల్‌గా పనిచేశారు.

1893 లో ఏర్పడినది కామన్వెల్త్ ఇన్‌స్టిట్యూట్. కామన్వెల్త్ దేశాల సంగతి సందర్భములను ప్రచారము చేస్తుంది. ఈ సంస్థ కొత్త భవనము నిర్మాణం వచ్చే సంవత్సరం పూర్తిఅవుతుంది.

సంస్థల లీనీకరణకు ఆంధ్రా చేనేతనాయకుల వైఖరి

చేనేత సలహా సంఘ

సభ్యుని ప్రకటన

హైద్రాబాద్, జూన్ 14

ఆంధ్రాచేనేతసలహాసంఘసభ్యులు శ్రీ బి. వెంకటనరసయ్యయిలా వ్రాశారు.

ఆంధ్రాతెలంగాణాసంస్థలను లీనము చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు ఆంధ్రా వీవర్స్ కాంగ్రెసు నాయకులు సరియైన జవాబు యివ్వకుండా వుండటమేకాక యీ సమస్యను మూడేండ్ల నుంచి యెటూతేల్చక వాయిదావేయటం జరుగుచున్నది. వీటి విలీనీకరణ జరగాలని చేనేత సలహా సంఘం నిర్ణయం చేయటంతో నాయకుల తగాదాలు వర్ధించుటకు అలవి కానివిగా రూపొందాయి. యేకీకరణ జరిగితే ఆంధ్ర చేనేత సహకార సంఘంపై తమకున్న నాయకత్వాది అధికారములకు యెక్కడ భంగం వాటిల్లుతుందో అన్న భయంతో వారు వ్యవహారాన్ని మధ్యపెట్టాలని శాసత్రి యపడుతున్నారు. పత్రికలలో ప్రకటనలు చేసి వానిద్వారా యీ సమస్యపై పత్రికలచేసంపాదకీయాలువ్రాయించి బహువిధాలుగా వాస్తవానికి దూరమయిన ప్రచారాన్ని సాగిస్తున్నారు. ఆంధ్రానాయకులు పత్రికలలో చేసిన ప్రకటనలలో హైద్రాబాదు కేంద్ర సంఘం నష్టంలో ఉన్నదని, దానిని రద్దుచేయవలసిందని రిజర్వు బ్యాంకు సలహాయిచ్చిందని, చేనేత పరిశ్రమ శాఖను శ్రీ కొండా లక్ష్మణ్ నిర్వహించరాదని పేర్కొన్నారు.

ఆంధ్రా చేనేత సంఘం, ఉమ్మడి మద్రాసు చేనేతసహకార సంస్థ నుంచి పొందిన వాటాధనం 8 లక్షల రిజర్వు నిధి, తగ్గడానికి, సెస్సునిధికి సంబంధించిన మొత్తాలుదుర్వినియోగంకావడానికి, ఆ సంస్థ అప్పులపాలు కావడానికి, అక్కడి చేనేత పనివాళ్ళకి సహాయం లభించక పోవడానికి ఆంధ్రా నాయకులు కారణ భూతులయారు. విలీనీకరణ జరిగే వఱకులో తమ తప్పిదాలు బయట పడతాయన్న అభిప్రాయంతో వారు హైద్రాబాదు కేంద్ర సంఘంపై జంకు గొంకు లేకుండా అభాండాలువేయటం మొదలుపెట్టారు.

ముందు యీరెండు చేనేత సహకార సంస్థలకు సంబంధించిన వ్యవహారాలను పూర్తిగా పరిశీలించి తరువాత విలీనీకరణ కార్యక్రమాన్ని అమలుజరుప వలసిందని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గోరక్షణ కొరకై నిరాహార దీక్ష

(మా.వి)

నిజామాబాద్, జూన్ 14

గోరక్షణ కొరకై నిజామాబాద్ హిందూమహాసభ కార్యకర్తల తరఫున శంభునిగడిముందు జూన్ 10 న శ్రీ సి హెచ్. విఠల్ దాసు నిరాహారదీక్ష పూనినారు. ఈనిరాహారదీక్ష 24గంటలలో విరమించబడింది. ఇదే మాదిరి రోజుకు ఒకరు నిరాహారదీక్ష పూనుచున్నారు. ప్రభుత్వము గోరక్షణనట్టిమును తొందరగా అమలులో పెట్టవలయునని వారి దీక్షలు జరుపుతూ ఉన్నారు. ఇంతవరకు శ్రీ త్రియంబక్ పాటక్ (హిందూమహాసభ అధ్యక్షులు), శ్రీ ఎల్. ఎం. శర్మ ఈ ఉపవాస దీక్షలో పాల్గొన్నారు.

జులై 10 న శ్రీమతి ఇందిరాగాంధీ దీక్ష

నిజామాబాద్ జిల్లాకు శ్రీమతి ఇందిరాగాంధీ జులై 10 న రాగలరని జిల్లా పరిషత్తు అధ్యక్షులయిన శ్రీ చౌటుపల్లి హనుమంతరెడ్డి మా విలేఖరికి తెలియజేశారు. శ్రీమతి ఇందిరాగాంధీ కార్యక్రమమును నిర్ణయించుకొరకై జిల్లాపరిషత్తు కార్యాలయములో జూన్ 19 న సాయంత్రము మూడుగంటలకు సమావేశము జరుగబోవుచున్నది. పై సమావేశములో ఆహ్వానసంఘ సభ్యులు, కార్యనిర్వాహకవర్గ సభ్యులు, పంచాయతీసమితి అధ్యక్షులు, నాన్ బ్లాక్ ప్రతినిధులు పాల్గొనగలరు.

ఆదిలాబాదు జిల్లాలో ఆహారోత్పత్తి పెరుగుదల

ఆదిలాబాదు, జూన్ 14

వ్యవసాయ శాఖ 1960-61 వ సంవత్సరంలో ఆదిలాబాదు జిల్లాలో మొత్తం 179 ప్రదర్శన క్షేత్రాలనూ, బ్లాకుకి ఒకటి చొప్పున విత్తనాల క్షేత్రాలను ప్రారంభించింది. కంపోస్టు శిక్షణ నిమిత్తమై బోథ్, ఇచ్చోడలలో రెండు శిక్షణ తరగతులనుకూడ తెరిచింది. ఈ కాలంలో 11,58,220 ఎకరాల విస్తీర్ణంలో జపాను పద్ధతిలో వరిపైరు వేశారు. నిర్మల్ తాలూకాలోని వివిధ గ్రామాలలో 8,941 ఎకరాల మేరలో కట్టలు వేయబడినాయి.

ఆధికాహారోత్పత్తి కార్యక్రమం క్రింద 1960-61 వ సంవత్సరంలో 43 మణుగుల గోధుమ విత్తనాలు, 678 మణుగుల జొన్న విత్తనాలు, 8 మణుగుల మొక్కజొన్న విత్తనాలు, 2,644 మణుగుల వర్షానీ-అమెరికా పత్తి విత్తనాలు, 2,733 మణుగుల జి 6 ప్రత్తి విత్తనాలు పంచిపెట్టారు. ఇదే పథకం క్రింద 1,020 మణుగుల ఎరువులు, 284 మణుగుల పచ్చిఎరువులను కూడ పంచిపెట్టడం జరిగింది.

ఈ కాలంలో 6,625 టన్నుల పట్టణ కంపోస్టు, 1,000 టన్నుల గ్రామీణ కంపోస్టు తయారు చేయడమైనది. ఖరీఫ్, రబ్బీ ఉద్యమాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వబడినది. కొత్తగా 20 బావుల త్రవ్వకానికి రు. 84,940 ల మొత్తం. పాత బావుల మరమ్మత్తుకు రు. 2,100 ల మొత్తం అప్పుగా ఇచ్చారు. సబ్సిడీపై 15 స్ప్రేయర్లు, 32 పిడర్లు పంపిణీచేశారు. ప్రత్యేక ఋణాలుగా ఖరీఫ్ ఉద్యమంలో రూ. 84,549.11 లు, రబ్బీ ఉద్యమంలో రూ 12037 29 లు మొత్తాలు పంచారు. ఫలవృక్షముల తోటల అభివృద్ధి కార్యక్రమం క్రింద తోటల పెంపకందార్లకు ఋణాలు ఇవ్వడానికి రు. 84, 400 00 ల మొత్తం మంజూరైనది. జీడిపప్పు ఉత్పత్తి అభివృద్ధిపథకం క్రింద ఉత్పత్తిదార్లకు అప్పుల క్రింద రు. 2,500.00 లు మంజూరైనవి

మొక్కల సంరక్షణ పథకాన్ని 2,06,702 ఎకరాల మేరలో అమలు పరిచారు. అయిదు విత్తనాల కేంద్రాలను నిర్మించడం పూర్తయింది. మరో పది కేంద్రాల నిర్మాణం జరుగుతున్నది.

నూనె విత్తనాలు, కలగలుపుగా పంటవేయడం, కొత్తగా భూమి సాగుక్రిందికి తేవడం మొదలైన విషయాలలో ప్రదర్శనలు నిర్వహించారు. వరి పరిశోధన కేంద్రం ఒకటి ఇక్కడ పనిచేస్తున్నది

ఈ జిలా మహారాష్ట్రను ఆనుకొని వున్నందున వలసార్లు అక్కడి నుంచి మిడుతలదండ్లు యీ జిల్లాలలోనికి ప్రవేశించాయి అయితే పైర్లకు ఎక్కువ నష్టం కలగకుండానే వాటిని పారద్రోలడం జరిగింది.

ఈ జిల్లా వెనుకబడినదైనప్పటికీ, ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా అధికోత్పత్తికి రైతులు చేసిన కృషి ఫలితంగా ఇప్పుడు ఆహారోత్పత్తి క్రిందటిసగటు ఉత్పత్తి ప్రమాణం కంటె నూటికి 15 వంతులు పెరిగింది క్రిందటిసారి సాధించిన ఉత్పత్తి ప్రమాణం, వారికి రు 10,000 ల సాముదాయిక బహుమతిని తెచ్చిపెట్టింది. ఈ బహుమతి మొదటి ఉద్యమానిదేనన్న విషయం గమనార్హం.

కెయిరో సన్నాహక సమావేశం ముగింపు

యుగోస్లావియాలో జరిగే తటస్థరాజ్యాల శిఖరాగ్ర సమావేశానికి 8 అంశాల అజెండా

కెయిరో, జూన్ 14

తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం యుగోస్లావియాలో సెప్టెంబరులో జరుపడానికి నిర్ణయిస్తూ కెయిరోలో నిర్ణయం తీసుకున్న సన్నాహక సమావేశం నిన్నటితో ముగిసింది.

తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం వలన సత్ఫలితాలు సంభవించగలవని నిన్న వెల్వడిన ఒక ప్రకటనలో పేర్కొనబడింది.

ప్రపంచశాంతి, సమర్థవంతమయిన అంతర్జాతీయ సహకారము, లక్షలాది విశ్వ ప్రజల కలలు సాక్షాత్కరింపజేసే అవకాశం యుగోస్లావియాలో జరిగే తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సమావేశము వలన సాధ్యం కాగలవని ప్రకటనలో పేర్కొనబడింది.

కెయిరో సమావేశం 8 దినాల సమావేశం అనంతరము నిన్న ముగిసింది.

ఈ సమావేశంలో కాంగో సమస్య చర్చింపబడలేదు. ప్రస్తుతం అల్జీరియా ఫ్రాన్స్‌లమధ్య సాగుతున్న సంప్రదింపులు అల్జీరియాలో శాంతి స్వాతంత్ర్యాలకు దారితీయాలని కాంక్షిస్తూ ఒక తీర్మానం చేయబడింది.

తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సమావేశపు అజెండాలో ఈదిగువ 8 అంశములు నిర్ణయింపబడినాయి:

1. అంతర్జాతీయ శాంతిభద్రతలను స్థాపించి, పటిష్ఠంచేయడం.
2. ఆయా దేశాల స్వయం నిర్ణయాధికారపు హక్కు. వలస రాజ్యత్వంపట్ల పోరాటం, సామ్రాజ్యవాద వలస పట్ల మన్నన.
3. ఇతర రాజ్యాల ఆంతరంగికవ్యవహారాలలో కల్పించుకోకుండాఉంటూ సాధ్యమాధికారం ప్రాంతీయ సమగ్రతను మన్నించడం.
4. జాతుల విచక్షణ సమస్య.
5. సార్వత్రిక నిరాయుధీకరణ, అణ్వస్త్ర ప్రయోగాల నిషేధం, విదేశీ సైనిక స్థావరాల సమస్యలు
6. భిన్న రాజకీయ, సాంఘికవిధానాలుగల దేశాలమధ్య శాంతియుత సహజీవనం.
7. ఐక్యరాజ్య సమితి పాత్ర, వ్యవస్థ, దాని తీర్మానాల అమలు.
8. అంతర్జాతీయ ఆర్థిక సాంకేతిక, వర్తక వాణిజ్య కార్యక్రమాలు.

ఎవియన్ చర్చలు వాయిదా?

ఫ్రెంచి ప్రతినిధివర్గ నాయకుని వివరణ

ఎవియన్, జూన్ 14

అల్జీరియా ప్రతినిధివర్గంతో ఎవియన్‌లో సాగుతున్న శాంతి సంభాషణలు రెండువారాలపాటు వాయిదా పడవచ్చునని ఫ్రెంచిప్రతినిధివర్గనాయకుడు బాయిఆర్‌క్స్ గతరాత్రి ప్రకటించాడు. ఇప్పటివరకు జరిగిన చర్చల ధోరణిపై యిరువర్గాలూ పునరాలోచించుకొని అభిప్రాయాల్ని సమీక్షించుకోడానికై యీ వాయిదా ఉద్దేశించబడిందట.

ఎవియన్ చర్చలు మూడు వారాలుగా సాగుతున్నాయి. అయితే ఈ చర్చలలో యిప్పుడు తీవ్ర విభేదాలు పొడసూపినయన సమీక్షకు సమయం అవసరమవుతున్నట్లు ఫ్రెంచి ప్రతినిధి వర్గ నాయకుడు ఒకప్రశ్నకు జవాబిస్తూ అన్నాడు.

20 నేల విలువగల అస్తి ఖాళీడీ

అలబామా, జూన్ 14

కొంగరు మారణాయుధాలు ధరించి యిక్కడికి 70 మైళ్ళ దూరంలోని బులాక్ గ్రామంలోని ఒకని ఇంట ప్రవేశించి నిన్న 20 నేలు విలువగల ఆభరణాలు నగదు కొంగిలించుకొని పోయారు

వీరిని ఎదుర్కొనబోగా ఇరువురిని వీరు గాయపరిచారట.

ఇండియన్ నేషనల్ థియేటర్ ప్రధానకార్యదర్శి ప్రకటన

హైద్రాబాద్, జూన్ 14

ఇండియన్ నేషనల్ థియేటర్ ప్రస్తుత ప్రధాన కార్యదర్శి యిలా ప్రకటిస్తున్నారు:

ఇండియన్ నేషనల్ థియేటర్ సభ్యులు జులై 8 వ తేదీలోగా తమ చందాలను ఎటి నం. 1-1 886/27 చిక్కడపల్లి, హైదరాబాద్ చిరునామాకు ప్రధానకార్యదర్శిపేర చెల్లించవలసిందిగా కోరుతున్నాను. మునుపటి ప్రధానకార్యదర్శి రికార్డులన్నీ అందజేయనందు వ్యక్తిగతముగాఎల్లరికీ తెలియపరడం సాధ్యపడలేదు. జులై 8 లోగాల్లించనివారు సభ్

పిల్లలకోసం డబ్బు వెనకెయ్యడం మరీ ఇప్పటినించీనా అని ఎప్పుడూ అనుకోకండి

అమ్మాయి పదుగురొచ్చి, ఈపొచ్చేనరికి మంచి సంబంధంచూసి పెళ్లిచెయ్యాలి.... అబ్బాయి పెద్దవాడవుతున్నాడు. పెద్దచదువులు చదివించి వృద్ధికిరేవారి. వీటన్నిటికీ డబ్బు వెనకెయ్యాలి. ఇప్పుటినించి ఆరంభించాలి. ప్రతి నెలా విధాయకంగా అదా చెయ్యాలి.

అవును ఇవాళే ఆరంభించండి. ఇందుకు మాద్యాంకులో రికరింగ్ డిపాజిట్ స్కీము ఒక సాధనం. లేదా సేవింగ్స్ ఎక్కౌంట్ వుంది. మీ పిల్లలు మైనర్లయినా వారిపేర పెట్టవచ్చు. లేదా స్పెషల్ సేవింగ్స్ సర్టిఫికేట్లుతీసుకోవచ్చు. ఇందుకు సంబంధించిన పూర్తివివరాలు మీకు దగ్గర్లోవున్న ఐ.ఓ.బి. బ్రాంచీలను అడిగితే అన్నీ తెలియచెబుతాడు.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్

కేంద్ర కార్యాలయం: మద్రాసు

ఎం. నిటి. ముత్తయ్య చైర్‌మన్ పి. పి. పొరైక్కణ్ణు జనరల్ మేనేజర్

("ఫ్లి" 175 సి. సి.) లాంబ్రెట్టా!



రివర్స్ గేర్‌తో త్రీ వీలర్ ఛాసిస్

గరిష్ఠ శక్తి 7 బి. హెచ్. పి. 4,750 ఆర్. పి. ఎమ్.

గరిష్ఠ స్పీడ్: గంటకు 62 కిలోమీటర్స్ గంటకు 36 (ఎమ్. పి హెచ్.)

ఫ్యూయల్ కన్‌సంప్షన్ 28.5 కిలోమీటర్లు పి.ఎల్.టి. (80 ఎమ్ పి. జి.)

టాంక్ శక్తి: 11.5 ఎల్. టి (2½ గ్యాలన్లు)

ఆటోరిక్షాలకు రవాణాయొక్క చిన్న కార్గోలకు యిముడ్చుటకు తగియున్నది.

రు. 400/- పంపిన ఆర్డర్లు రిజిష్టర్ చేసుకోబడును.

అందజేయవలసినగడువు స్వల్పము. ప్రభుత్వ శాఖలకు, పెద్ద వ్యాపార సంస్థలకు, పారిశ్రామిక సంస్థలకు ప్రాధాన్యం యివ్వబడును.

ఇతర వివరములకు సంప్రదించండి:-

ఇండియన్ కమర్షియల్ కంపెనీ

ప్రయివేట్ లిమిటెడ్.

గిన్ వాలా బిల్డింగ్, మహాత్మాగాంధి రోడ్ సికింద్రాబాద్.

రిజిష్టర్డు ఆఫీసు: 45-47, ఎప్పోలోవీధి, ఫోర్టు- బొంబాయి

టెలిఫోన్: బ్రాంచి మేనేజర్: 73774. వర్క్‌షాప్ & స్టోర్స్: 74774

(Saba)

13 వ సంయుక్త వారం!

జెమినీ వారి

ఘుంఘుట్

(హిందీ)

తా: బీనారాయ్, ఆపాపరేశ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయ్యలాల్, మిసో ముంతాజ్.

బసంత్- హైద్రాబాద్

(కాచిగూడ బస్‌స్టాండ్ వద్ద)

ప్రతి రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

నేడే చూడండి

6 వ సంయుక్త వారం

మహేంద్ర పిక్చర్స్ వారి:

కృష్ణ ప్రేమ

కమల్ రాజేశ్వర్

హైద్రాబాదు. సికింద్రాబాద్.

శ్రీనివాస్ వరంగల్.

—శ్రీ ఫిలిమ్స్ విడుదల. నేడు 3 ఆటలు: 6-15, 9-30.

మెసర్స్ కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజు కమిషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైదరాబాద్, జూన్ 14

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్లు బియ్యం	58-00 61-50
గుజ్జులు ,,	62 00 68-00
నెం 19 నెంబర్లు	58-00 63-00
దొడ్డు బియ్యం	54-50 56-50
గర్కులు	54-00 56-00
నానకరాంలు	61-00 63-00
బంగారుతీగెలు	64-00 65-00
గొట్టెబియ్యం	51-00 53-00
24 నెంబర్లు	64-50 66-50
ఎస్. కె. కె. బియ్యం	63-50 66-00
కొత్తసాంబర్లు	67-00 74-00
పాతసాంబర్లు	68-00 78 00
కుసుమబియ్యం	61-00 62-00
పచ్చజొన్నలు	84-00 85-50
చట్టిజొన్నలు	33-00 36-00
తెల్లజొన్నలు	38-00 41-00
పసుపు	112-00 118-00
కందులు పెద్దవి	43-00 44-50
కందులు చిన్నవి	86-00 89-00
మినుములు	55-00 59-50
సెనగలు	45-00 47-50
పెసలు	53-00 60-00
వులవలు	86-00 87-00
బెల్లం	24-00 45-00
మిరపకాయలు	100-00 145-00
చింతపండు	75-00 97-00
వుల్లిగడ్డ	15-00 18-00
యెల్లిగడ్డ	45-00 65-00
తెల్ల నువ్వులు	180-00 145-00
ఆముదాలు	66-00 67-00
దనియాలు	85 00 93-00
కుసుమలు	51-00 55-00
యిలాతిపల్కు పెద్దది	115-00 120-00
యిలాతిపల్కు నం॥1కి	83-00 90-50
బన్ సిగోధుమలు	55-00 62-00
శర్బతి గోధుమలు	47-00 57-00
పత్తిగింజలు	33-00 37-50
కందిపప్పు	58-00 59-00
కందిపప్పు చిన్నది	52-00 54-00
సెనగపప్పు	50-00 56-00
మినుపపప్పు	74-00 77-00
పెసరపప్పు	74-00 77-00
పల్కు నూనె 10 కిలో	21-87 22-75
కల్నిపిండి	26-19 26-25
అనుములు	36-00 42-50

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకు కుదుప పవచ్చును తెప్పించుకోవచ్చును.

.....

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య సిద్దంబర్ బజారు

ఫోన్ నెం. 4890.

హైదరాబాదు.జూన్ 13

బంగారము	147-20
ఆర్నోక్ చీపులు	140-50
సవరన్	95-00
వెండి 100 తు.	284-00
చిల్లర	2-37

రైళ్ళు ఢీకొని 35 మంది మృతి

స్టుట్‌గార్టు (ప జర్మనీ),జూన్ 14

రెండు సబర్బన్ రైళ్ళు ఢీకొన్న ప్రమాదంలో 35 మంది చనిపోయారు. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు.

మైసూరుకు బియ్యం కేటాయింపులు

బెంగుళూరు, జూన్ 14

మైసూరురాష్ట్రంలో చివరి కొరత నెలలో సప్లయిల నిమిత్తము కేంద్ర ప్రభుత్వంచే 10 వేలటన్నుల సాధారణ రకం బియ్యము, 5 వేల టన్నుల ఆంధ్రహంతపు సన్నబియ్యం కేటాయించబడినవి.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ జీవితానందమును యోగ్యత సంపాదించుటకు నేడే సుప్రసిద్ధి గాంచిన గవర్నమెంట్ రిజిస్టరుపొందిన డాక్టర్ చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. వారి దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకుజీవించటానికి ఇచ్చును, ఉత్సాహాన్ని కలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్,

నాంపల్లిచమన్,పబ్లిక్‌గార్డెన్‌రోడ్

హైద్రాబాదు.

రాణిఫేట్‌లో క్యుమాన్ రెజిమెంట్‌నాల్గో బటాలియన్‌కు రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ న్యూబటాలియన్ కలర్స్ బహూకరిస్తున్నదృశ్యం. ఎడమప్రక్కనఉన్నవారు రిటైరైన సర్వసేనాని జనరల్ కె. ఎస్. తిమ్మయ్య.

శ్రీ ఎ. కె. గోపాలన్ అరెస్టు

కేరళ శాసనసభలో వాయిదా తీర్మాన నిరాకరణ: కమ్యూనిస్టుల వాకౌట్

కొట్టాయం, జూన్ 14

అమరావతివద్ద జూన్ 6 వ తేదీనుండి నిరాహారదీక్ష పూని ఉన్న పార్లమెంటు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎ.కె. గోపాలన్‌ను పోలీసులు యీ ఉదయము అరెస్టు చేశారు.

పోలీసు లాయనను శకటములో ఎక్కడికో తీసుకు పోయారు. ఈ ఉదయమునుండి పోలీసు శిబిరము అమరావతిలో ఏర్పాటైంది. పోలీసులు వచ్చి శ్రీ గోపాలన్‌ను అరెస్టు చేయబోగా అక్కడ ఉన్న రైతులు నిరోధించ జూచారు. స్థానిక నాయకులు వారికి సర్ది చెప్పిన మీమ్మట వారు తమ ప్రయత్నము విరమించారు.

ప్రభుత్వ అరణ్య భూములనుండి రైతుల్ని తొలగిస్తూ ప్రభుత్వము తీసుకుంటున్న చర్యలనట్ల నిరసనగా శ్రీ గోపాలన్ నిరశనదీక్ష పూనారు. కొట్టాయం జిల్లాలో ఇడిక్కి హైడల్ ప్రాజెక్టుకు చెందిన రిజర్వాయర్ ప్రాంతమునుండి 1200 కుటుంబాలను తొలగించి వారికి అమరావతి రిజర్వు అడవుల్లో పునరావాసము కల్పిస్తున్నారు.

శ్రీగోపాలన్ నిరశనదీక్ష ప్రారంభించి నేటికి 9వ రోజు.

శ్రీ గోపాలన్‌ను అమరావతినుండి తరలించి కొట్టాయంకు తీసుకువచ్చినట్లు స్థానిక జిల్లా ఆసుపత్రిలో చేర్చినట్లు తరువాత తెలిసింది. కొట్టాయం జిల్లా ఆసుపత్రి అంబులెన్స్ శకటంలోనే పోలీసు శకటం ఎస్కార్టుతో శ్రీ గోపాలన్ తేబడ్డారు. ఆసుపత్రి డాక్టర్ పౌలస్ కూడా అదేశకటంలో వచ్చారు.

కొట్టాయం ఆసుపత్రికి చేర్చబడిన శ్రీ గోపాలన్‌ను రెండో అంతస్తులో ఒక రూములో ఉంచారు. ఆగదిబయట ఇద్దరు పోలీసులు కాపలా ఉన్నారు. లోనికెవ్వర్నీ పోనియడములేదు. త్రివేండ్రంనుండి రప్పింపబడిన ఒక మెడికలాఫీసర్‌ను ప్రత్యేకం చికిత్సకు నియమించారు. అమరావతిలో పరిస్థితి ప్రశాంతముగానే ఉన్నట్లు యీ మధ్యాహ్నము కలెక్టర్ తెలిపారు.

కేరళ అసెంబ్లీలో వాకౌట్

శ్రీ గోపాలన్ నిరాహార దీక్షకు సంబంధించిన వ్యవహారములో కేరళ హోంమంత్రి సహాయ నిరాకరణ ధోరణికి నిరసనగా యీవేళ కేరళ అసెంబ్లీలోని ప్రతిపక్ష కమ్యూనిస్టు సభ్యులు వాకౌట్ జరిపారు.

శ్రీ గోపాలన్ అరెస్టుతో పోలీసుల్ని పంపిన పరిస్థితిపై ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ ఒక విరామ తీర్మానము తెచ్చారు. దాన్ని స్పీకర్ మహ్మద్ కోయా నిరాకరించారు. కమ్యూనిస్టు సభ్యులు వాకౌట్ జరిపి తిరిగి కొంత సేపటికి తమ తమ స్థానాలకు చేరారు

శ్రీ నంబూద్రిపాద్ ప్రసంగానికి జవాబిస్తూ కేరళ హోంమంత్రి శ్రీ పి టి ఛాకో, శ్రీ గోపాలన్ అరెస్టుకు ఏర్పాట్లు జరిగాయని శ్రీ నంబూద్రిపాద్ పేర్కొన్నారనీ అదంతా ప్రభుత్వము సర్వసామాన్యముగా జరుపవలసిన పనే కావున యీ సర్వ సామాన్యాంశాలు విరామతీర్మానానికి పాతిపదికలుకారాదనీ అన్నారు శ్రీ గోపాలన్ ఆరోగ్యము చెడిపోతున్నందున ఆయనకు వైద్య చికిత్స అవసరమని ప్రభుత్వానికి తెలిసిందనీ. ప్రభుత్వం గోపాలన్ ప్రాణాలతో చెలగాట ఆడకూడదని కమ్యూనిస్టుపార్టీయే నినాదాలిస్తున్నదనీ, కాబట్టి ఆయనమరణించి అపవాదచర్యలు తీసుకోడానికి ప్రభుత్వం నిర్ణయించిందనీ పి.టి.ఛాకో తెలిపారు.

శ్రీ గోపాలన్‌ను పరీక్షచేయడానికి పంపిన డాక్టర్‌ను అక్కడచేరినవారు రానీయలేదట. అయినా డాక్టర్ ఎలాగో లోపలికి వెళ్లి ఆయనను పరీక్షించి కొంత తీవ్రంగానే ఉన్నట్లు చెప్పారట.కమ్యూనిస్టులు రిజర్వు అడవులనుండి తొలగింపబడినవారిని చేర్చి, పోలీసులపై దౌర్జన్యం జరపాల్సిందిగా ఉద్రేకపరుస్తున్నట్లు సమాచారం అందినదనీ, యిది దురదృష్టకరమనీ శ్రీ ఛాకో వెల్లడించారు. ఇలాంటిదౌర్జన్యాలే జరిగితే ప్రభుత్వం ఊరకుండలేదనీ, ప్రతిపక్షం కూడా పరిస్థితిని గుర్తించగలుగుతుందనుకుంటాననీ శ్రీ ఛాకో వెల్లడించారు.

శ్రీఛాకో తర్వాత శ్రీ నంబూద్రిపాద్ తిరిగి ప్రసంగించబోగా చర్చకు అవకాశంలేదని స్పీకర్ అన్నారు. అయితే వ్యక్తిగతమయిన సంజాయిషీ ప్రకటన చేయవచ్చునన్నారు.

దానిపై శ్రీ నంబూద్రిపాద్ శ్రీ ఛాకో ఆరోపణలను ఖండించారు. అవసరమయితే హోంమంత్రి అక్కడికి పోయి చూసిరావచ్చునన్నారు. శ్రీ గోపాలన్ నిరశన వ్రతము సాగిస్తున్న శిబిరంలో సుత్తులు, కొడవళ్ళు దాచిఉంచబడినాయనీ, అక్కడి జనం రాళ్ళు రువ్వడం కూడా జరిగిందనీ శ్రీ ఛాకో తెలిపారు. తాను స్వయముగా అమరావతివెళ్ళి రావడానికి యిది తగిన సమయం కాదన్నారు.

ఈ చర్చ అనంతరం స్పీకర్ విరామ తీర్మానాన్ని త్రోసిరాజన్నారు. దానిపై కమ్యూనిస్టు సభ్యులు వాకౌట్ జరిపారు.

నగర వార్తలు

విష్ణు మహాయజ్ఞము

ఈమాసం జూన్ 6వ తేదీన బేగంబజార్ సనాతన ధర్మ సభా భవనంలో ప్రారంభింపబడిన విష్ణు మహాయజ్ఞము 12వ తేదీతో ఆఖరయింది యజ్ఞములో దాదాపు 5 వేల మంది స్త్రీ పురుషులు పాల్గొన్నారు.

సెంట్రల్ బ్యాంక్ సిబ్బంది రిక్రియేషన్ క్లబ్ కొత్త కార్యవర్గం

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది రిక్రియేషన్ సభ్యులుయీనెల 10 న సమావేశమై 1961-62 సంవత్సరపు కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షు కార్యదర్శులు శ్రీయుతులు పి బాల సుబ్రహ్మణ్యము, హెచ్ రంగాచార్‌లు కోశాధికారి కెప్టెన్‌లు, శ్రీయుతులు ఎస్. రఘు సందన్. మహ్మద్ యూసఫ్‌లు, డా॥ పి. వి గోపాల్, శ్రీయుతులు ఎ మార్తాండ్ రావు. వి టి. కామేశ్వరన్ పి. హెచ్. వాల్సంగ్‌కర్, కె. అప్పారావులు సభ్యులుగా ఎన్నికైనారు

హస్మత్‌గంజ్‌లో సభ

ప్రముఖ సర్వోదయ నాయకులు శ్రీ శంకర్ రావుదేవు ఆగమనసందర్భములో సుల్తాన్‌బజారులోని హస్మత్‌గంజ్‌లో జూన్ 15 వ తేదీ గురువారం సాయం.తం 6-00 గంటలకు బహిరంగసభ యేర్పాటుచేయబడినది. ఈ సభలో శంకర్ రావుదేవు ఉపన్యసిస్తారు

ఐ. ఎ. ఎస్. పరీక్షలకుతర్ఫీదు తరగతులు

ఐ. ఎ ఎస్ పరీక్షల పోటీ పరీక్షలకు హాజరయ్యే సదరు విద్యార్థులు ఈనెల 24 నుంచి, ఉపన్యాసాలను గోష్ఠి సమావేశాలను ఉస్మానియా విశ్వవిద్యాలయ పట్టభద్రుల సంఘం నిర్వహిస్తుంది. ఈ తరగతులకు హాజరు కాదలచినవారు యీనెల 21వ తేదీలోగా ఎగ్జిబిషన్ గ్రౌండ్లలోని యీ సంఘ కార్యాలయంలో తమ పేర్లు నమోదు చేయించుకోవాలని తెలుస్తున్నది.

ఆదయ్య స్మారకోన్నత పాఠశాల ఉపాధ్యాయులవేతనాలు

హైదరాబాద్, జూన్ 14

ఆదయ్య స్మారకోన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఏప్రిల్, మే నేతనాలను విద్యాశాఖ మంజూరు చేసిది వేతనాలు చెల్లించుటలో ఆలస్యము జరిగినందుకు ఉపాధ్యాయ వర్గములో మిక్కిలి నిరుత్సాహము కలిగియుండెను.

వేతనాలు సమయానికి చెల్లించకపోవుటకు కారణము బిల్లులను ఆలస్యముగా దాఖలు చేయుటేనని, బిల్లులు సరి చూడబడిన తరువాత విద్యాశాఖ ఏ. జి. కి అంపిందని, త్వరలోనే వేతనాలు చెల్లింపబడగలవని ఒక విద్యాశాఖాధికారి వెల్లడించారు.

లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ఏషియన్ ఎస్యూరెన్సుకంపెనీ. పోస్టు బాక్స్ నెంబరు. 611. బొంబాయి-1. యూనిట్ శ్రీ రావిపల్లి రాంరెడ్డిగారి జీవితముపైన యివ్వబడిన పాలసీ నెం. 185465 పోయినదని తెలుపనైనది. కావున యీ తేదీనుండి ఒక నెల లోపున అభ్యంతరములు రానియెడల డూప్లికేట్ పాలసీ యివ్వబడును.

సం॥ ఎన్ ఇ దారువాల, అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్.

ప్రకటనకు జవాబు

14-6-61 గోలకొండ పత్రికలో నా తల్లి దాసు అడివమ్మగారు చేసిన ప్రకటన విషయములు యథార్థములు కావు. నేను ఆమె అన్నదమ్ముల పిల్లను వివాహము చేసుకోక, వేరేపిల్లను చేసుకొన్నానని నా మీద కక్షబూని నా వద్ద వుండక తన యిష్టానుసారము ప్రవర్తించుచు నాకు అనేక యిబ్బందులు కలిగించుచున్నది. మరియు మాకు కిషన్‌గంజ్‌లో గల ఇల్లు నెం. 15-2-475/476 స్థిరాస్తి మా తాత, తండ్రులచే సంపాదించబడిన ఆస్తి దాని పై నాకే హక్కుగలదు. కావున నా తల్లి పట్టి అన్యాక్రాంతము చేయుటకు వీలులేదు.

ఇట్లు

రాసిన పెంటయ్య

కిషన్‌గంజ్. హైదరాబాద్.

బాపట్ల అగ్రికల్చరల్ కాలేజీలో అగ్రికల్చర్ లో ప్రిప్రొఫెషనల్ కోర్సు మరియు బి. ఎస్‌సి. (అగ్రికల్చర్) డిగ్రీకోర్సు మొదటిసంవత్సరమునకు ప్రవేశము

పై కోర్సులకు దరఖాస్తులు అంగీకరించుటకు ఆఖరి తేదీని 30-6-61 వరకు పొడిగించనైనది. దరఖాస్తుఫారములు ప్రిన్సిపాల్ అగ్రికల్చర్ ప్రిప్రొఫెషనల్ కోర్సుకు రు 1/- మణియార్డరు లేక వ్యక్తిగతముగా మరియు బి. ఎస్‌సి. డిగ్రీ కోర్సు మొదటి సంవత్సరమునకు రు. 1/- చెల్లించి, ప్రిన్సిపాల్, అగ్రికల్చర్ కాలేజి, బాపట్ల నుండి పొందవచ్చును. తపాలాబిళ్ళలు, పోస్టల్ ఆర్డర్లు, స్వంత అడ్రసు కవర్లు అంగీకరించబడవు.

ఈ కార్యాలయమునకు చేరిన మణియార్డర్లకు త్వరలో దరఖాస్తు ఫారములు పంపించబడును.

ప్రిన్సిపాల్

అగ్రికల్చరల్ కాలేజీ- బాపట్ల.

ప్రకటన

ఆటోమొబైల్ స్పేర్‌పార్టుల అమ్మకం

మా షక్కర్‌నగర్ ఫ్యాక్టరివద్ద ఓపెల్ కార్, స్టాండర్డుకార్లు, కేరర్ కార్, క్రిస్లర్ కార్, మాక్ లారీల విడిభాగములు, పైర్లు, ట్యూబులు అమ్మకమునకు గలవు. విడిభాగముల వివరములు ప్రఖ్యాత చెండరుదార్లు యీ కార్యాలయములో చూడవచ్చును. కావలసినవారు ఎస్తువుల తనిఖీ చేసుకొని తమ చెండర్లను దిగువ వారికి 30-6-1961 లోపున అందజేయవలెను.

ఫతేమైదాన్ రోడ్ హైద్రాబాద్ (ఆం. ప్ర) } సేల్స్ అండ్ పర్చేజ్ ఆఫీసర్, నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.

ప్రకటన

హైద్రాబాద్ మార్కెట్‌కమిటీలో ఓవర్‌సీర్ పదవిలో నియామకమునకు రిటైరైన గవర్నమెంట్ సూపర్‌వైజర్లనుండి దిగువ సంతకము చేసినవారు దరఖాస్తులు కోరుచున్నాము. నెలకు రు. 150/- చెల్లించబడును. ప్రస్తుతము 8 మాసములు వుండును. తదుపరి పొడిగించబడును. దరఖాస్తులు 15-6-1961 సా॥ 4-00 గం॥ లోపు అందునట్లు పంపవలెను.

అభ్యర్థులు దరఖాస్తువెంట తమ సర్టిఫికెట్లు, ఇతర టెస్టిమోనియల్స్ పంపించవలెను. ఇంటర్‌వ్యూ సమయమున ఒరిజినల్స్ చూపించవలెను.

ఈ సందర్భమున ఇతర వివరములు వ్యక్తిగతముగా ఆఫీసు పని వేళలలో ఉ॥ 10-00 నుండి సా॥ 5-00 గంటలలోపు పొందవచ్చును.

కి మార్కెట్ సూపరింటెండెంట్ హైద్రాబాద్-దక్కన్. } సైగ్మన్ మార్కెట్ కమిటీ, హైద్రాబాద్-దక్కన్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

పబ్లిక్ వర్క్స్ శాఖ కంట్రాక్టర్ల వద్దనుండియు మరియు ప్రసిద్ధమైన పత్రికలనుంచి యీ దిగువ ఉదాహరించిన పనులకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును.

పని పేరు	కంట్రాక్టు మొత్తం	డిపాజిట్ మొత్తం	టెండరు ఫారం ఖరీదు	కంట్రాక్టు మొత్తం
హైద్రాబాదునగరమున సుల్తాన్ బజార్, ఎక్స్‌టెన్షన్ ఆవరణలో మెడికల్ కాలేజి మగపిల్లలకు హాస్టల్ రెండవ అంతస్తు కట్టుటకు.	రూ. 1,33,000	రూ. 3450	రూ. 11.22	పిన్ వర్క్ కె-2

నోటు:

1. ఈ దిగువ సంతకము చేసిన అధికారిచే టెండర్లు తి. 7-7-1961 మ॥ 3-30 గం॥వరకు తీసుకొనబడును. అదేతేది నా॥ 4-00 గం॥ టెండర్లు తెరువబడును.
2. టెండరు ఫారములు, స్పెసిఫికేషన్లు షెడ్యూలురేట్లతో సహా ఆఫీసు పనిచేయు సమయములందు తి. 21-6-61 నుండి 30-6-61 వరకు పైన ఉదాహరించిన ఖరీదుకు అమ్మబడును.
3. అగ్రిమెంటు బాండుపై సంతకంచేసిన తారీఖునుండి పై పని 6 నెలలలోగా పూర్తి చేయవలయును. అగ్రిమెంటు బాండుపై సంతకము చేసిన తేది, మార్క్ అవుట్ యిచ్చిన తేదీగా పరిగణింపబడును.
4. ఆదాయపు పన్ను క్లియరెన్సు సర్టిఫికెట్ చూపగల కంట్రాక్టర్లు మాత్రమే టెండరుచేయ నర్హులు.
5. పై పని యు. డి. యస్. యస్. పద్ధతిని అనుసరించి జరుగవలెను.

సం॥ టి. వీర్నాథరాయి,

సూపరింటెండింగు ఇంజనీరు, హెడ్‌క్వార్టర్సు సర్కిల్, హైద్రాబాదు-(ద)

క్లెయిముల నివారణకై రైల్వేలకు తోడ్పడుట మీకు సహాయపడుటయే

సరిగా కాన రాకుండా లేక మార్క్ చేయకుండా సాధారణ నరుకులు లేక చిల్లర సామానుగల ప్యాకేజీలు రైల్వే వారి పద్ద క్లెయిము చేయకుండా పడి ఉంటాయి. ఈ విధంగా పూర్తి జాతికి మరియు వ్యాపారానికి కలిగే నష్టమును నివారించుటకై మీ సహాయము అవసరము.

ప్యాకేజీల లోపల పీలయినంత వరకు వానిని పంపువారి పేరు మరియు విలాసము ఇంకా ఎవరికి పంపబడు చున్నదో వారి విలాసమును ప్రాసిన స్లిప్ ల ఉంచవలెను.

ప్యాకేజీలు ఏ స్టేషన్‌కు చేరాలో పెద్ద అక్షరాలలో స్పష్టముగా సరిగా కాన్పించేలా వ్రాయాలి.

ప్యాకేజీల పైగల పాత మార్కులు తుడిచి వేయాలి.

తేమవల్ల సామాను నష్టమవకుండా ఉండుటకై సరియైన మందముగల వాటర్ ప్రూఫ్‌ను గాని లేక కనీసము '800' గేజిగల ఆల్కాథైన్ ఫిలిమునుగాని వాడవలెను.

క్లెయిముల నివారణకు రైల్వేలకు తోడ్పడి వ్యాపారమునకు జాతికి కలిగే నష్టాన్ని నివారించండి.

సెంట్రల్ మరియు వెస్టర్న్ రైల్వేలు

నోటీసు

ఇందుమూలముగా తెలియజేయునది యేమనగా ఉస్మాన్ సాహి (హైద్రాబాద్)లో గల ఇల్లు నెం. 15-5-237 అండ్ 238. మరియు రాంనగర్ (హైద్రాబాద్)లోగల ఇల్లు నెం. 1-9-230 ఈ రెండు యిండ్లు నా పెంపుడు తండ్రి అయిన సామల రాజయ్యగారి పేర ఉన్నవి. మరియుచిక్కడపల్లి (హైద్రాబాద్)లో గల ఇల్లు నెం. 1-1-218 అండ్ 1-1-219 మా పెంపుడుతల్లి అయిన సామల అంజమ్మ పేరవున్నవి. సదరు ఇండ్లకు నేను వారసుడను. నాకు నా పెంపుడుతల్లి మధ్య తగాదాలు వచ్చినందున నా పెంపుడు తల్లి నాకు నష్టము చేయతలంచి సదరు యిండ్లను అమ్మచూపు చున్నది. గనుక యెవరుగాని సదరు యిండ్లను కొనినను, లేక గిర్వి పెట్టదలంచినను అట్టి వారందరు నేను చట్టపు రీత్యా తీసుకొను చర్యలకు వారే బాధ్యులగుదురు.

ఇట్లు
సామల రాజయ్యగారి
నారాయణ
మొ॥ బీతినగర్, తా॥ భోనగిరి.

"మేధావి"కి ఆర్థికంగా సహకరించాలి

ఆర్యా!

ఆగస్టు 1960 నుండి "మేధావి" మాసపత్రిక శ్రీ వి. పి. రాఘవాచార్యుల సంపాదకత్వాన వెల్వడుచు ఉపాధ్యాయ లోకమునకు అమూల్యమైన సేవ చేయుచున్నది. ఉపాధ్యాయుల హక్కుల సాధించే సంకల్పముతో గురుతరమైన బాధ్యతా నిర్వహణల గూర్చి ఉద్బోధించుచున్నది. లేదా "మేధావి" మేధావుల రచనలతో మేధావుల తయారు చేసే ఉపాధ్యాయులకు మార్గదర్శిగా యున్నదంటే అతిశయోక్తి కాదు.

నిర్బంధ ప్రాథమిక విద్యను అమలు జరుపుచున్న ఈకాలంలో ఆర్థికయిబ్బందుల వలన మేధావి ప్రచురింపబడకున్నంతో ఉపాధ్యాయులందరికీ గాకుండా ప్రజానీకమునకు కూడా తీరని నష్టము వాటిల్లగలదనుట యథార్థము. కావున ఉదారులైన ఉపాధ్యాయులు, త్యాగశీలురైన ప్రముఖ పౌరులు, పెద్దలు యెల్లరు మేధావి సహాయనిధికి విరివిగా విరాళముల యొసంగి "మేధావి" మాసపత్రిక యొక్క ప్రచురణను కొనసాగించుటకు వేడుచున్నాను.

ఆంధ్రులందరి ఆర్థిక సహకారముతో, మేధావుల సంఘాలతో, ఉపాధ్యాయుల అండదండలతో "మేధావి" మూడుపూలు ఆరుఫలములుగా వర్ధిల్లగలదని గాఢముగా విశ్వసిస్తున్నాను. ఇట్లు

నర్సాపూర్ సమితి ప్రభుత్వోపాధ్యాయ సంఘోపాధ్యక్షుడు

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌కు ఉత్కళ కాంగ్రెస్ అధ్యక్షుని కృతజ్ఞతలు

హైదరాబాదు, జూన్ 14

ఇటీవలఒరిస్సాలో జరిగిన మధ్యాంతరపు ఎన్నికల సందర్భంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అందచేసిన సహాయ సహకారములను ప్రస్తుతిస్తూ ఉత్కళ కాంగ్రెస్ అధ్యక్షులు విజయానంద్ పట్నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

మహబూబాబాదు రెంట్ కంట్రోలర్

మహబూబాబాద్, జూన్ 14

తెలంగాణ ప్రాంతంనకు విస్తరింపబడిన ఆంధ్రప్రదేశ్ భవనాల (కిరాయి, బేదఖలు) కంట్రోల్ చట్టము 1960 క్రింద మహబూబాబాద్ తాలూకా మహబూబాబాద్, డోర్నకల్ మున్సిపాల్టీల సరిహద్దులలో రెంట్ కంట్రోలర్‌గా వ్యవహరించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారిని నియామకము చేసింది.

శుద్ధాయుర్వేద వ్యవస్థ

భారతీయాయుర్వేద పరిషన్నిర్ణయం

హైద్రాబాదు, జూన్ 14

శ్రీ ప్రద్యుమ్నాచారి అధ్యక్షతలో భారతీయాయుర్వేద పరిషత్తు సమావేశమై ఏకగ్రీవంగా కొన్ని తీర్మానములు కావించినది. దీనికి శ్రీ రామానుజస్వామి, శ్రీ శాస్త్రుల విశ్వనాథ శర్మ, శ్రీ బొబ్బిలి లక్ష్మణాచారి మున్నగు ప్రముఖులు హాజరైనారు.

హైదరాబాదులో వివిధ రాష్ట్రాల ప్రతినిధులతో ఉత్తర ప్రదేశ వైద్య శాఖ సహాయ సంచాలకులైన శ్రీ ముకుందలాల్ ద్వివేదీ అధ్యక్షతన జరిగిన భారతీయ భైషజ్య పరిషత్తు (కౌన్సిల్ ఆఫ్ ఇండియన్ మెడిసన్), భారతీయ వైద్య విద్యా ప్రణాళిక మొదలైన అనేక విషయములను సుదీర్ఘముగ చర్చించియు ఒక నిర్ణయమునకు రాలేకపోయినందుకు ఈ పరిషత్తు చింతను వెల్లడించింది.

ఆ సరిషత్తులో హైదరాబాదులోని ఆయుర్వేద వైద్యప్రతినిధులు లేకుండుటపట్ల విచారంవ్యక్తంచేయబడింది.

భారతీయ భైషజ్య పరిషత్తు కార్యధోరణి వైద్యులకంట మచ్చుచల్లుటకు ఆయుర్వేద అల్లోపతీ వైద్యాలను కలిపి వేయాలని కుతూహలపడినట్లు స్పష్టమగుచున్నదని ఇట్టి అనాలోచిత కార్యములవలన ఆయుర్వేదానికి హానియే జరుగగలదని పేర్కొనబడింది.

ఈ విషయమునందు ఆయుర్వేదోద్ధరణమును తద్వారా ప్రపంచ క్షేమమును కాంక్షించే అధికారులు, అనధికారులు, వైద్యులు, వైద్యప్రియులను కలిసి ప్రయత్నించుట మిక్కిలి అవసరమని తీర్మానంలో పేర్కొనబడింది.

ఉక్కుకు తుప్పు పట్టకుండా నిరోధించేందుకు పద్ధతి

జంషెడ్పూర్ పరిశోధనాలయంలో కృషి

న్యూఢిల్లీ, జూన్ 14

ఉక్కువస్తువుల తలాలకు అల్యూమినియం పూత పూయడం ద్వారా వాటికి తుప్పునిరోధక, ఉష్ణ నిరోధక శక్తులను కల్పించేందుకు జంషెడ్పూర్‌లోని జాతీయ లోహవిజ్ఞానపరిశోధనా సంస్థ ఒకపద్ధతి రూపొందించింది.

ఉక్కుతీగలకూ, తీగలకూ, గొట్టాలకు యింతవరకూ తుత్తినాగపు పూతపూయడం ద్వారా వాటికి తుప్పు పట్టకుండా నివారిస్తున్నారు. ఇందుకు సాలీనా బాదాపు 80 వేల టన్నుల తుత్తినాగం దిగుమతి అవుతోంది. ఆ తుత్తినాగాన్ని దిగుమతి చేసుకునేందుకు భారత విదేశ మారక ద్రవ్యం చాలా ఖర్చుఅవుతోంది.

అందువల్ల యీ సంస్థ రూపొందించిన యీ కొత్త పద్ధతిని అనుసరించడముద్వారా విదేశమారకద్రవ్యాన్ని ఆదాచేసుకోవచ్చు. ఈపద్ధతికి అవసరమయిన హైడ్రో క్లోరికామ్లం అనిసె నూనె, అల్యూమినియం మనదేశములో దొరుకుతున్నాయి.

ఈ పద్ధతిని వాణిజ్య ఫాయాలో ఉపయోగించ దలుచుకున్న వారు "భారత జాతీయ పరిశోధనాభివృద్ధి కార్పొరేషను, మాండీభవనం, లిటన్ రోడ్, న్యూఢిల్లీ" అనే చిరునామాకు వ్రాసి సంప్రదింపులు జరపాలి.

దక్షిణ మండల పోలీస్ క్రీడలు

నవంబర్ మాసమున హైదరాబాదులో నిర్వహణ

హైద్రాబాదు, జూన్ 14

దక్షిణ మండల రాష్ట్రాల పోలీస్ క్రీడలు హైదరాబాద్‌లో వచ్చే నవంబరులోనిర్వహింపబడతాయి. మద్రాసు, మైసూరు, కేరళ, ఆంధ్రప్రదేశ్ నుండి పోలీస్ జట్టులు హాకీ, ఫుట్‌బాల్, వాలీబాల్, కుస్తీ, జిమ్నాస్టిక్ పోటీలలో పాల్గొంటాయి.

అఖిల భారత పోలీస్ ఈత పోటీలు గూడ వచ్చే ఆగస్టులో హైద్రాబాద్‌లో జరుగుతాయి. ఇందు పాల్గొను ఆంధ్రప్రదేశ్ జట్టు ఎంపికకై రాష్ట్ర పోలీస్ ఈత పోటీలు జూన్ 24, 25 తేదీలలో ఉస్మానియా విశ్వవిద్యాలయ స్విమ్మింగ్ పూల్‌లో నిర్వహింపబడతాయి.

క్షయరోగులైన పోలీసువారు

ఐ. జి. పి. చే వివరాల సేకరణ

హైదరాబాదు, జూన్ 14

రాష్ట్రమందలి పోలీసు ఉద్యోగులలో క్షయరోగ సూచనలున్నవారెందరున్నారో వివరాలు సేకరించుటకు ఇనస్పెక్టర్ జనరల్ శ్రీ ఏ.కె.కె. నంబియార్ యత్నిస్తున్నారట. క్షయరోగ సూచనలు హెచ్చు మందిలో పొడచూపినచో నిరోధకచర్యలు తీసుకొని, రోగము నదుపులో నుంచుటకు వీలుగా ఆయన యీ వివరాలను సేకరిస్తున్నారట.

రాష్ట్రములో బాదాపు 40 వేల మంది పోలీసువాండ్లున్నారు. క్షయరోగ వివరాల నివేదికలను సిద్ధముచేసి ఐ. జి. పి. కి సమర్పించుటకు ఆయా జిల్లాల పోలీసు సూపరింటెండెంట్లు కోరబడినారు. సూపరింటెండెంట్లందరి నుండి నివేదికలందిన తరువాత ఐ. జి. పి. వాటిని పరిశీలించి అన్ని క్షయరోగ వైద్యశాలల్లో పోలీసు వారికై స్థలాలను ప్రత్యేకింపిస్తారట. అలా జరిగిన పోలీసు వారికి క్షయరోగ చికిత్సా విషయములో ఆర్థిక యిబ్బందులుండవు.

వైద్యశాలల్లో మంచములను పోలీసు వారికై ప్రత్యేకింపించినచో ఒక్కొక్క మంచమునకు పోలీసు శాఖ రు. 150 ప్రతిమాసము భరించాల్సి యుంటుంది. ఈ మొత్తములో రోగికి అవసరమగు మందులు, ఆహారము, డాక్టర్ల సేవ లభిస్తాయి. ఒకవేళ శస్త్ర చికిత్స రక్తము నెక్కించుట వంటి చికిత్సలవసరమైతే ఆదనముగా కొంత మొత్తము చెల్లించాల్సి యుంటుందట.

అమెరికా అధికారులతో ఇండోపాక్ సంబంధాలపై శ్రీ పాటిల్ చర్చలు

నెహ్రూ- కెన్నడీ సమావేశ అవకాశాల పరిశీలన కూడా

న్యూయార్కు, జూన్ 14

భారతప్రధాని శ్రీ నెహ్రూ, అమెరికా అధ్యక్షుడు కెన్నడీల సమావేశము జరగాలని తనకన్న అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్ ఎక్కువ ఆసక్తితో ఉన్నట్లు భారతాహారశాఖా మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్న యిక్కడ పేర్కొన్నారు.

నెహ్రూ- కెన్నడీ సమావేశాన్ని గురించి తానుగతవారంలో రస్క్‌తో చర్చించాననికూడా శ్రీ పాటిల్ ప్రకటించారు.

నెహ్రూ, కెన్నడీల సమావేశము ప్రతివారికీ ప్రయోజనకారి కాగలదని తాను వ్యక్తిగత స్థాయిలోనే చెప్పాననీ, ఇందుకు తాను భారత ప్రభుత్వం తరపున చెప్పినదేమీ లేదనీ శ్రీ పాటిల్ వివరించారు.

తాను అమెరికా అధికారులతో జరిపిన చర్చలలో ఇండియా-పాకిస్తాన్ సంబంధాలు ఒక అంశంగా పరిశీలింప బడ్డాయని కూడా శ్రీ పాటిల్ అన్నారు. ఇరుదేశాల సంబంధాలూ స్నేహపూర్వకంగా ఉండాలని యిండియా ఎంత ఆతురతతో ఉన్నదో తాను అమెరికా అధికారులకు తెలియజేశాననీ సంబంధాలు సక్రమంగా ఉంటే పాకిస్తాన్ వంద మిలియన్ డాలర్లు, ఇండియా 2 వందల మిలియన్ డాలర్లు అనవసరంగా సైన్యంమీద వెచ్చించకుండా ఉండవచ్చుననీ శ్రీ పాటిల్ అన్నారు.

సెంట్రల్ రైల్వే

న్యూఢిల్లీ, మద్రాస్ మధ్య వేసవి సెలవుల ఎక్స్‌ప్రెస్ రైళ్లు

న్యూఢిల్లీ నుండి మద్రాస్ మరియు మద్రాస్ నుండి న్యూఢిల్లీ మధ్య వేసవి సెలవుల ప్రయాణీకుల రద్దీని తగ్గించుటకు స్పెషల్ ఎక్స్‌ప్రెస్ ట్రయిన్లు న్యూఢిల్లీ, మద్రాస్ సెంట్రల్ ల మధ్య వేసవి నెలల్లో నడుపబడు చున్నవి. ఇవి న్యూఢిల్లీనుండి మద్రాస్‌కు 1961 జూన్ 18, 25 మరియు జులై 2వ తేదీన బయలుదేరి మద్రాస్ సెంట్రల్ నుండి న్యూఢిల్లీకి జూన్ 15, 22, 29 తేదీలలో మూడు స్పెషల్‌లు బయలు దేరగలవు.

ఈ స్పెషల్ ట్రయన్లలో డైనింగ్ కారు సౌకర్యము గూడా కలదు. ఇవి మద్రాస్, ఢిల్లీల మధ్య ఎయిర్ కండిషన్డ్ ఎక్స్‌ప్రెస్ ట్రయిన్ల సమయములందు నడుపబడగలవు. దక్షిణాదికి వచ్చే రైళ్ళు న్యూఢిల్లీలో 17-00 గంటలకు బయలుదేరి మద్రాస్ సెంట్రల్‌కు మూడవ నాడు 10 గంటలకు ఉత్తరాది వెళ్ళేరైళ్లు మద్రాస్ సెంట్రల్‌లో 16-00 గంటలకు బయలుదేరి న్యూఢిల్లీకి మూడవనాడు 10-20 గంటలకు చేరుతో గలవు.

ప్రస్తుత నియమాల అనుసరించి ఫస్ట్‌క్లాస్‌లో 80 బెర్త్‌లు మూడవ క్లాస్ స్లీపర్ కోచీలలో 150 బెర్త్‌లు రిజర్వేషన్‌కై లభించగలవు.

పరిమితముగా మూడవ తరగతిలో రిజర్వు చేయబడని వసతి గూడా లభించబడ గలదు.

ఈ రైళ్ళలో ప్రయాణమునకై మెయిలు మరియు ఎక్స్‌ప్రెస్ ఛార్జీలు వసూలు చేయబడగలవు.

అల్వాల సంస్కృత కళాశాల

సీతారాంబాగ్‌నకు మార్పు

హైద్రాబాద్, జూన్ 14

కొన్ని అనివార్య కారణాలవల్ల అల్వాలలోని మహారాజ బహద్దర్ కేంద్ర సంస్కృత కళాశాల తిరిగి సీతారామ్‌బాగ్ (హైదరాబాద్) ఆలయ ప్రాంగణంలోకి మార్చబడుచున్నది. కళాశాల 1961 జూన్ 26 న తెరువబడును. 9 తరగతినుండి వి. ఓ. ఎల్. వరకు యీకళాశాల తరగతులలో చేరదలచుకున్న విద్యార్థులు దళాశాల తెరువబడిన తర్వాత సీతారాంబాగ్‌లోనే చేరాల్సి యుంటుందని ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించబడింది.

సమావేశము

నిన్నటి నిర్ణీత 3వ వేళ 5వ కాలంలో "మానకోట తాలూకా పంచాయతి అధ్యక్షుల సమావేశం" శీర్షికక్రింద 107 గురు పంచాయతీ బోర్డు అధ్యక్షులు సమావేశమునకు హాజరయ్యారు 11గురువాకౌట్ చేశారు" అని పొరపాటున అచ్చయినది. 46 గురు సమావేశంలో పాల్గొన్నారని అందు 11 గురు వాకౌట్ చేశారని పాఠకులు గమనించేది.

— —

విమాన ప్రమాదంలో తప్పిపోయిన పైలెట్

లండన్, జూన్ 14

సీహాక్ పైలట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రమాదంలో తప్పిపోయినట్లుభావించబడే ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ పైలెట్ ఆఫీసర్ పేరు అరవింద్ గజేంద్ర జోగ్ వయస్సు 25 సంవత్సరాలు.

ఈతను సౌత్‌వేల్స్‌లోని బ్రాడ్‌డే నావల్ ఎయిర్‌స్టేషన్‌లో శిక్షణ పొందుతూ ఉండెను.

జోర్హాట్‌దు భూకంపపు తాకిడి

జోర్హాట్, జూన్ 14

నేటి ఉదయం 8-15 గంటలకు జోర్హాట్ స్వల్ప భూకంపపు తాకిడికి గురైంది ప్రాణ ఆస్తి నష్టాలు ఏమీ జరుగలేదు.

నేడు
సా॥ 2-30 గం॥
ప్రత్యేక మ్యాటినీలు
ఏ. వి. ఎమ్. వారి
సంఘం
తా: అంజలి, వైజయంతిమాల, ఎన్. టి. రామారావు.
కమల్ టాకీస్
చాదర్ ఘాట్.

రేపే సా॥ 2-30 గం॥ గొప్ప విడుదల
మిక్కిలి ఉద్రేకము పుట్టించునది
మిక్కిలి పులకరింతలు కలిగించునది.
శాస్త్రీయమైన పాటలు, సాంఘిక నృత్యములతో ప్రేక్షకుల నాకర్షించు విరోచితగాథా చిత్రము
మద్రాసు సినీలేబరేటరీ సమర్పించు జూపిటర్స్
కత్తిపట్టిన రైతు
(తెలుగు)

తా: ఎమ్. జి. రామ్‌చంద్రన్, పద్మిని, రాజసులోచన, నంబియార్, తంగవేలు, ఎమ్. సరోజ & టి. ఎ. మధురం.

దర్శకత్వం: ఎ. ఎస్: ఎ. స్వామి. సంగీతం: పామర్తి.

కమల్ ??? హైదరాబాద్. సికింద్రాబాద్.
17-6-61 నుండి: రాజరాజేశ్వరి- వరంగల్
—అన్న హూర్లా విడుదల.

రేపే సా॥ 2-30 గం॥ గొప్ప విడుదల
అత్యద్భుత సాహసకృత్యములతోను ఆకర్షణీయమైన నృత్యములతో నుండిన చిత్రం.
సింధూర్ పిక్చర్స్ సమర్పించు...
పవరుదొంగ?



తా: వి. సరోజాదేవి, ఉదయ్‌కుమార్, వీరప్ప, రాజగోపాల్.
దర్శకత్వం: ఎం. ఎ. తిరుముఖం. సంగీతం:- కె. వి. మహాదేవన్
ప్రభాత్ హైద్రాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాద్. శ్రీనివాస్ వరంగల్.
ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥
—ఉదయ శ్రీ పిక్చర్స్ విడుదల.



ఉప్పుమాట చెప్పారూ! - ఈ మొగడాశియోనుంచి ఎవరో బిన్నిగుడ్డ కావాలని రాసిపరకా, ఇరాబదకటుందని, ఇది తూర్పు ఆఫ్రికాలోని సోమాలియా రాజధాని అని మాకుకూడా తెలీదు.

ఈనాడు బిన్నీ వస్త్రాలను 50 దేశాలు దిగుమతి చేసుకొంటున్నాయి — శ్రేష్ఠమైన ప్రత్తినుండి పడకన మేలిరకం నూలునే బిన్నీ వస్త్రాల నేతకు వాడుతారు. రంగు వేస్తే ఎన్నటికీ వెలిసిపోని విధంగా వేస్తారు. రంగులువేసినా, తెలుపుకోసం చలువచేసినా బట్ట గట్టితనం, నూలు బలం ఏమాత్రం సడలకుండా చూస్తారు.

నాణ్యత* కోసం చేసే కట్టుదిట్టాలవల్ల బట్ట నిర్దుష్టంగానూ ఉంటుంది. నాలుక్కాలాలు మన్నుగా మన్నుతుంది.

*నాణ్యతకు కట్టుదిట్టాలు:

నూలులేనిదా బట్టలేనిదా అధునాతన యంత్రాలమీద పని అతి వేగంగా సాగుతుంది. ఆ వేగంలో వెయ్యి కళ్లుపెట్టుమని చూసినా రంధ్రానికి అనని లోపాలు తరచు దొర్లుతునే ఉంటాయి. ఏటవాలుపట్టుపంచికి, పట్టుపని తాలగించడానికి, ప్రతి దారాలోనూ రెండారెటికి పరీక్షలు జరుపుతూ ఉంటారు. బిన్నీ వస్త్రాలు అంతకాలం చెక్కుచెదరకుండా కంటికింపుగా ఉండడానికి అదే కారణం.

బిన్నీ సాలుపడాదాలు 9 కోట్ల గజాల బట్ట ఉత్పత్తిచేస్తుంది. అందులో కొన్నిరకాలు:

చొక్కాగుడ్డలు • ఖాకీ డ్రిల్లు • తెలుపు, రంగు డ్రిల్లు గుడ్డలు తువ్వాళ్లు • మడతచెరగని సూటుగుడ్డలు • టస్సార్ యూనియన్ ఫేబ్రిక్స్ • సిల్కు చీరలు వగైరా.

మీకు నాణ్యమైన బిన్నీ గుడ్డల్నీ మా అమ్మకపొంది, ఈ దోపు ప్రదర్శించబడ్డిన్నాణ్యాపాలన్నుంచి కంబ్రోలు ధరలకి దొరుకుతాయి.

బకింగ్‌హామ్ & కర్నాటక్ కంపెనీ లిమిటెడ్
బెంగుళూరు వూలెన్, కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్
బిన్నీ & కో (మద్రాసు) లిమిటెడ్ వారి కార్ఖానా

4 వ సంయుక్త వారం!
గీతా పిక్చర్స్ వారి:
ఋష్యశృంగ

తా: రాజసులోచన, హర్‌నాథ్, గుమ్మడి, రేలంగి, నాగయ్య, కె. రఘురామయ్య, కాంతారావు.

ప్రభాత్ ఆఖరిరోజు. చిత్రా సికింద్రాబాద్.
లక్ష్మి వరంగల్
ఆటలు: 6-00 మరియు 9-30.
రేపటి నుండి:
రీగల్ - ఖైరతాబాద్.
శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల

రమేష్- నిజామాబాద్‌లో 50 వ రోజు విజయోత్సవము జరుపుకొనుచున్నది.

శ్రావ్యమైన సంగీతముతో కుటుంబములకు ఉత్తమకథావస్తువు

ప్రసాద్ ప్రొడక్షన్స్:
ససురాల్

తా॥ రాజేంద్రకుమార్, సరోజాదేవి, డేవిడ్, సుశీలాబాయి.

16 వ సంయుక్త వారము!
రాయల్ - హైద్రాబాద్.
ఆటలు: 3-00, 6-15, 9-30
ప్యారడైజ్ - సికింద్రాబాద్
ఆటలు: 6-15, 9-30.
6 వ వారం: రీగల్ లాతూర్.
3 వవారం!
చంద్రకాంత్ రాయ్‌చూర్. లక్ష్మి నాందేడ్.
నేటి నుండి:
స్వైదియా- బారంగాబాద్
—ప్రసాద్ పిక్చర్స్ విడుదల.
(Trupix)

Edited Printed and Published by N. Narotham-Reddy M. A. for the Golkonda Publications Ltd at the Golkonda Press, Hyderabad -A-P.